# విషయ కర్మలు-శ్రేయోకర్మలు

రచన: బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి



# విషయ కర్మలు-శ్రేయోకర్మలు



రచన : బ్రహ్మావిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి

మొదటి ముద్రణ : జూన్, 2026

ప్రతులు : 1,000

వెల : రూ. 50/-

పుస్తకముల కొరకు :-

**తటవర్తి వీరరాఘవరావు,**

తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.

సెల్ : 94901 71853, 9440309812

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) ఆత్మ పరిణామక్రమం | - | రూ.70/- |
| 11) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 12) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 13) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 14) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 15) పంచకోశాలు | - | రూ.60/- |
| 16) మనస్సు యొక్క స్థితులు | - | రూ.60/- |
| 17) ధార్మిక జీవితం అంటే? | - | రూ.60/- |
| 18) జీవితం ధన్యం చేసుకోవాలంటే? | - | రూ.60/- |
| 19) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 20) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 21) చిత్తం శాంతిగా వుండాలంటే? | - | రూ.50/- |
| 22) విషయ కర్మలు-శ్రేయోకర్మలు | - | రూ.50/- |
| 23) బాహ్య మౌనం - అంతర్ మౌనం | - | రూ.50/- |
| 24) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |
| 25) జీవితంలో విజయం సాధించాలంటే? | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|

# విషయ కర్మలు-శ్రేయో కర్మలు

మీరు జ్ఞానపరంగా ఎదగాలంటే, ప్రాపంచిక జీవితంలో మీరు ఎలా ఉన్నారు? ఎలాంటి కర్మలు చేస్తున్నారు? అనే దాని మీద ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క జ్ఞానం గానీ, తెలివితేటలు గానీ తెలుసుకోవాలంటే, అతని మాటల్లో, ప్రవర్తనలో స్పష్టంగా గ్రహించవచ్చు. అలాగే, ఈ జ్ఞాన మార్గంలోకి వచ్చిన తర్వాత కూడా, ప్రతి మనిషి కర్మ చేయకుండా ఉండలేడు.

మానవుడు కర్మ జీవి, కర్మ చేయడం ద్వారానే పనులు జరుగుతాయి. ప్రాపంచిక జీవితంలో ఉన్నప్పుడు మీకు ఈ విషయాలపై అవగాహన ఉండదు, అలాగే ఇన్ని రకాలుగా అర్థం చేసుకునే శక్తి కూడా ఉండదు. కానీ ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చిన తర్వాత, కొంతమంది "కర్మలు అంటుకుంటాయి" అనే భయంతో కర్మలు చేయకుండా ఉండిపోతారు.

అన్నం పెట్టడం పుణ్యం, "పుణ్యం వస్తే మళ్లీ జన్మ వస్తుంది" అని అనుకుని, అన్నం పెట్టకుండా ఉండకూడదు, అన్నం పెట్టి ధ్యానం చేయమని చెప్పండి. నిష్కామంగా చేయండి, అంటే కర్మ ఫలితాన్ని ఆశించకుండా, చేసినప్పుడు కర్మ ఫలం మీకు అంటదు.

కర్మలను రెండు రకాలుగా చెప్పచ్చు.

1. విషయ కర్మలు, 2. శ్రేయో కర్మలు.

విషయ కర్మలు అంటే ఇంద్రియ విషయాలపై ఆసక్తితో చేసే కర్మలు, భోగాలు, సుఖాలు, కోరికలు, ఇష్టాల కోసం చేసే కర్మలు. ఇవి బంధానికి కారణమవుతాయి. చాలా మంది జ్ఞాన మార్గంలోకి వచ్చినా కూడా విషయ కర్మలపై ఆసక్తిని వదలరు.

జ్ఞాన మార్గంలోకి వచ్చినా వెంటనే జ్ఞానులు అవ్వలేరు. మీలో సాత్విక గుణం పెరిగి, సత్యంపై ఆసక్తి పెరిగినా కూడా, గత జన్మల వాసనలు,

సంస్కారాలు ఉండడం వల్ల ప్రాపంచిక కర్మలు చేస్తూ ఉంటారు. అలా చేస్తూ ఉండడం వల్ల జ్ఞానులు అవ్వలేరు. జ్ఞానం పొందడం అంటే ప్రతి విషయాన్ని సరిగ్గా తెలుసుకుని, ఎలా జీవించాలో తెలుసుకుని, దాన్ని ఆచరించడం.

చూడండి కొంతమంది జ్ఞాన మార్గంలోకి వచ్చిన తర్వాత కూడా పదవుల కోసం ఆశపడతారు, పదవి వచ్చిన తర్వాత అహంకారం పెంచుకుంటారు. కానీ పదవులు శాశ్వతం కావు.

అలాగే యజ్ఞాలు, యాగాలు, దానాలు, అన్నీ పుణ్య కర్మలే. కానీ మళ్ళీ జన్మ తీసుకోవాల్సిందే, అందుకే ఇవన్నీ విషయ కర్మలే అవుతాయి.

కానీ జ్ఞాన మార్గంలోకి వచ్చిన వారు జన్మ రహిత స్థితి వైపు ప్రయాణించాలి. చాలా మంది జ్ఞాన మార్గంలోకి వచ్చినా పిల్లల బాధ్యత అంటూ, వ్యాపారం చేయకపోతే ఎలా? అంటూ ఉంటారు. కానీ ఏ కోరికతో పని చేసినా అది విషయ కర్మే. డబ్బు కావాలి, పదవి కావాలి, పేరు రావాలి, కీర్తి కావాలి అనే ఆశ ఉన్నంత వరకు విషయకర్మలు చేస్తూ ఉంటారు. అలా శరీరం కోసం, మనసు కోసం చేసేవి విషయ కర్మలే అవుతాయి.

కాని నాకు జ్ఞానమే కావాలి, మోక్షమే కావాలి అనే తపన కలిగిన వారు ప్రతి కర్మను నిష్కామంగా చేయాలి, ఫలితాన్ని పరమాత్మకు అర్పించాలి. నేను చేస్తున్నాను అనే భావంతో చేస్తే, కర్మ ఫలం అంటుకుంటుంది.

ఏ భావం లేకుండా, కర్మ ఫలాన్ని త్యజించి, దానిని పరమాత్మకు అర్పిస్తే అకర్మ శ్రేయో కర్మగా మారుతుంది.

ఒక ఉదాహరణ మీరు అన్నదానం చేస్తున్నారు అని అనుకుందాం. ఒక పుట్టిన రోజు గానీ, పెళ్లి రోజు గానీ నేను భోజనం పెట్టాను అనుకుంటే అది విషయ కర్మ అవుతుంది. కాని ఈ రోజు ఇంతమంది జ్ఞానులకు భోజనం పెట్టే అవకాశం భగవంతుడు నాకు ఇచ్చాడు అనుకుంటే, అదే శ్రేయో కర్మగా మారుతుంది. చేసింది ఒకే పని కానీ భావం మారితే ఫలితం పూర్తిగా

మారిపోతుంది.

ఏదేమైనా కర్మ చేయకుండా ఉండకూడదు, కర్మ చేయకపోతే మానవుడు నిరర్ధక జీవి అవుతాడు. అందుకే కర్మ ఫలాన్ని ఆశించకుండా నిష్కామంగా కర్మ చేసి, కర్మ ఫలాన్ని త్యజిస్తే అది శ్రేయో కర్మగా మారుతుంది, అప్పుడు వాడు జ్ఞాని అవుతాడు.

ప్రాపంచికంలో మానవులు పుణ్యం కోసం కర్మలు చేస్తారు. దానాలు, యజ్ఞాలు, సేవలు ఇవన్నీ పుణ్య కర్మలే, వాటి ఫలితం తాత్కాలికం. భగవద్గీత లో చెప్పినట్లు "క్షీణే పుణ్యే మర్త్య లోకం విశంతి" అని చెప్పబడింది అంటే పుణ్యం కర్చు అయిపోయిన తర్వాత మళ్లీ జన్మ తీసుకోవాలి అంటే భూమి మీదకి రావాలి అంటే పుణ్య ఫలితం శాశ్వతం కాదు అని తెలుస్తుంది. కాని ముక్తి కర్మల ఫలితం శాశ్వతం.

కర్మల ద్వారా పొందేది తాత్కాలికం, యోగం ద్వారా పొందేది శాశ్వతం. స్వర్గం, భోగాలు తాత్కాలికం, మోక్షం మాత్రం శాశ్వతం. అందుకే ప్రతి కర్మను పరమాత్మకు అర్పించి, నిష్కామంగా చేయాలి. అప్పుడు అవి శ్రేయో కర్మలుగా మారి, మోక్షానికి దారితీస్తాయి.

"నేను చేశాను" అనే భావం తప్పు. "నాకు అవకాశం వచ్చింది" అనే భావం సరైనది. "నేను భోజనం పెట్టాను" కాదు "భగవంతుడు నాకు భోజనం పెట్టే అవకాశం ఇచ్చాడు" అనాలి. ఈ చిన్న మార్పే విషయ కర్మను శ్రేయో కర్మగా మారుస్తుంది.

మీలో ఉన్న వాసనలు మరియు సంస్కారాల వల్ల మీ మాటలను మార్చుకోలేకపోతున్నారు. అందుకే శంకరాచార్యులు వారు వివేకంతో ఉండాలి అని అన్నారు.

జ్ఞాని ప్రతి మాటను వివేకంతో మాట్లాడాలి. కాని వివేకాన్ని కోల్పోయి "నేను చేశాను" అనే భావంతో ఉంటే, విషయ కర్మల్లోకి జారిపోతారు.

మీరు ప్రకృతి అవకాశం ఇచ్చిందని చెప్పుకుంటూనే, నాకు వచ్చింది అని భావిస్తూ ఎరుకను కోల్పోతున్నారు. కానీ ఆ ఎరుకతో ఎప్పుడూ ఉండడమే ఆత్మ స్థితి.  కానీ మాటల్లో, ప్రవర్తనలో అది వ్యక్తం చేయలేకపోతున్నారు అంటే ఏదో ఒక క్షణంలో మాయకు లోనై, శ్రేయో కర్మలు చేయగలిగి మళ్ళీ విషయ కర్మల్లోకి జారిపోతున్నారు. అందుకే జ్ఞాని చాలా జాగ్రత్తగా మాట్లాడాలి, ప్రవర్తించాలి.

మీకు సత్కర్మలు చేయాలి, నిష్కామ కర్మ చేయాలి, చేసిన కర్మకు ఫలితాన్ని ఆశించకూడదు అని తెలుసు. కాని తెలుసుకోవడం మాత్రమే సరిపోదు,  జాగ్రత్తగా ఆచరించాలి, దానికి సాధన చేయాలి.

అప్పుడు మీరు విషయ కర్మలు చేస్తున్నప్పటికీ, వాటిని నిష్కామంగా చేసి శ్రేయోకర్మలుగా మార్చుకో గలుగుతారు. ప్రాపంచిక వ్యామోహాలు విడిచినప్పుడు ఈ విషయ కర్మల గురించి ఆలోచించరు, కానీ పేరు, ప్రతిష్ట, పొగడ్తల కోసం చూస్తే  మళ్ళీ క్రిందికి జారిపోతారు.

అందుకే విషయ కర్మలు మిమ్మల్ని ప్రపంచంలో బంధిస్తాయి, శ్రేయో కర్మలు మిమ్మల్ని పరమాత్మ వైపు తీసుకువెళ్తాయి. ఇది తెలిసినా ఆచరణలో పెట్టలేకపోవడానికి కారణం, విన్నది ఆచరించగలిగే శక్తి ఇంకా పెరగలేదు అని అర్థం.

మీరు ఎదుగుతున్నారా? జ్ఞానాన్ని ఆచరణలో పెడుతున్నారా? లేక అహంకారం పెంచుకుంటున్నారా? అన్నది భగవంతుడు గమనిస్తూ ఉంటాడు.

వేదాలను పరిశీలిస్తే, అవి ప్రధానంగా విషయ కర్మల గురించి ఎక్కువగా చెబుతాయి, కానీ ఉపనిషత్తులు మాత్రం జ్ఞానం గురించి బోధిస్తాయి. అందుకే వేదాలు చదివితే ప్రాపంచిక జీవితంలో గొప్ప అని అనుకుంటారు, కానీ జ్ఞాన మార్గంలో ఉన్నవారికి, వేదాలసారమైన ఉపనిషత్తులు మరింత ముఖ్యమైనవి. ఎందుకంటే? అవి పరమాత్మ గురించి స్పష్టంగా తెలియజేస్తాయి.

అందుకే భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఇలా చెప్పారు.

**శ్లో॥ త్రైగుణ్యవిషయా వేదా నిస్త్రైగుణ్యో భవార్జున ।**

**నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో నిర్యోగక్షేమ ఆత్మవాన్ । (భ.గీ.2-45)**

వేదాలు తమో, రజో, సాత్విక గుణాలను మాత్రమే చెప్పాయి. కానీ నువ్వు ఆ గుణాలను దాటి నిర్గుణ స్థితికి చేరాలి. అప్పుడు మాత్రమే పరమాత్మను తెలుసుకోవచ్చు, నిజమైన జ్ఞానం పొందవచ్చు.

ప్రతి విషయ కర్మను శ్రేయో కర్మగా మార్చుకునే శక్తి మీకు ఉంది, అది గురువు ద్వారా కానీ, పరమాత్మ ద్వారా కానీ మీ చేత చేయించబడుతుంది. గురువుగారు చెప్పకపోతే మీరు ఏమీ చేయరు, మీలోని తెలివి బయటకు రాదు. గురువు ఒక పని చెప్పినప్పుడు, "అమ్మో నా వల్ల అవుతుందా?" అని అనుకుంటే, అది మీలోని టాలెంట్ మీకు తెలియకపోవడం. అలా అనడం వల్ల మీరు అసమర్థతను ప్రకటించినట్టే అవుతుంది.

కానీ పని మాత్రం ఆగదు. అది ఇంకొకరి చేతికి వెళ్తుంది. ఆ పుణ్యం కూడా ఇంకొకరికి వెళ్తుంది అని పత్రిగారు చెప్పేవారు. అందుకే గురువు ఏదైనా పని చెప్పినప్పుడు, "నా వల్ల అవుతుందా?" అని అనుకోకుండా, కనీసం ప్రయత్నం చేయాలి. "గురువుగారికి నాపై నమ్మకం ఉంది కాబట్టి చెప్పారు" అనే భావంతో ముందుకు రావాలి.

ఇప్పుడు చూడండి, మాట్లాడమంటే చాలా మంది "అమ్మో" అని వీడియోలు ఆపేసి పారిపోతారు. అంటే కనీసం ప్రయత్నం కూడా చేయని వాళ్ళు ఎప్పుడు సాధిస్తారు? ఆశయం గొప్పది, "మోక్షం కావాలి" అంటారు. కానీ ఆచరణ తక్కువగా ఉంటుంది. ఆచరణ లేకపోతే ఏదీ సాధించలేరు. సాధించాలి అంటే ప్రయత్నం చేయాలి. మోక్షం కావాలి అంటే దానికి కూడా ప్రయత్నం చేయాలి. ప్రయత్నం లేకపోతే ఎలా సాధించగలరు?

కొంతమంది ప్రాపంచిక జీవితంలో అత్యాశ ఎక్కువగా ఉంటుంది.

అత్యాశ ఉన్నప్పుడు ఆశయాన్ని చేరలేము. అందుకే ఆశపడటం తప్పు కాదు, కానీ అత్యాశ మాత్రం ఎప్పుడూ ఉండకూడదు. అత్యాశ దేనిపై ఉండాలి అంటే ఎక్కువ సాధన చేయాలి, ఎక్కువ స్వాధ్యాయం చేయాలి.

అప్పుడు మీలో సాధన, స్వాధ్యాయం పెరిగి జ్ఞానం ఉన్నప్పుడు, ప్రకృతి నేర్చుకునే వాళ్లను మీ ముందుకు తీసుకువస్తుంది. ఎవరైనా ఏదైనా చెప్పినప్పుడు "కొత్త విషయం తెలిసింది" అని అనిపిస్తుంది. అది వాళ్ళు చెప్పినట్టు కాదు ప్రకృతి వాళ్ళ ద్వారా మీకు తెలియపరచింది. ఒక పుస్తకం ద్వారా తెలియపరచొచ్చు, ఇంకో వ్యక్తి ద్వారా తెలియపరచొచ్చు. కానీ అసలు జ్ఞానం అందించేది ప్రకృతి, పరమాత్మ.

అక్కడ వ్యక్తులు కాదు ప్రకృతి మీ తపనకి, మీ పిపాసకి అనుగుణంగా జ్ఞానాన్ని అందిస్తుంది. ఒక కొత్త పుస్తకం మీ చేతికి వచ్చింది, లేక కొత్త వీడియో చూశారు, కొత్త విషయం తెలుసుకున్నారు. అప్పుడు వెంటనే మీకు స్ఫురణకు రావలసింది ఏమిటంటే "ప్రకృతి ఈరోజు నాకు ఈ కొత్త విషయం తెలియపరిచింది, నాకు ఇప్పటివరకు ఈ విషయం తెలియదు" అని భావించాలి.

అలా ఎప్పటికప్పుడు ప్రకృతి మీకు తెలియపరుస్తూనే ఉంటుంది. ప్రకృతి మీకు ఎందుకు తెలియపరుస్తుంది అంటే  జ్ఞానం మీద మీకున్న ఆసక్తి వల్ల. జ్ఞానం మీద ఆసక్తి ఎందుకు ఉంది అంటే  గురువు చెప్పిన సత్యం వల్ల. అలా జ్ఞానం పెరిగితేనే కర్మలు దగ్ధం అవుతాయి.

అందుకే జ్ఞానం పెంచుకోవడానికి ఆసక్తి చూపించాలి. ఎంతగా మీరు ఆసక్తి చూపిస్తారో, ప్రకృతి మీకు అంతటి అవకాశాలను ఇస్తుంది.

అందుకే ఎప్పుడూ "నేను చేస్తున్నాను" అనే భావం కాకుండా "నా చేత అది జరిపించబడుతోంది" అనే భావంలో ఉండాలి. అలా ఉన్నప్పుడే మీరు చేసే ప్రతి కర్మ శ్రేయో కర్మగా మారుతుంది.  మీరు ఎంతగా శ్రేయో

కర్మలు చేస్తారో, అంతగా  జ్ఞానవంతులవుతారు. జ్ఞానం గురువుల ద్వారా అందొచ్చు, పుస్తకాల ద్వారా అందొచ్చు, లేదా ఏదో ఒక విధంగా మీకు చేరుతూనే ఉంటుంది.

అందుకే పత్రి గారు స్వాధ్యాయం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఎందుకంటే ఎంతో మంది మహానుభావులు తమ అనుభవాలను, వారు దర్శించిన సత్యాలను పుస్తకాల రూపంలో మనకు అందించారు. ఈ సృష్టిలో అనేక రహస్యాలు ఉన్నాయి. ఒక్కొక్క ఋషికి ఒక్కొక్కటి అందింది. వారికి అందిన జ్ఞానం  పుస్తకాలలో ఉంది. అందుకే స్వాధ్యాయానికి అంత ప్రాధాన్యం ఇచ్చారు.

నేను ఈరోజు ఎదిగాను అంటే దానికి కారణం స్వాధ్యాయమే. ఒక్క పుస్తకం మాత్రమే కాదు, కనిపించిన ప్రతి పుస్తకాన్ని పట్టుకుని చదువుతాను. నేను "ఈరోజు నా కళ్ల ముందు పడిన ఈ పుస్తకంలో, నేను నేర్చుకోవాల్సిన విషయం ఏదో ఉంది కాబట్టే ఇది నా ముందుకు వచ్చింది" అని అనుకుంటాను. అలా భావించి పుస్తకం తెరిస్తే, తప్పకుండా ఏదో ఒక జ్ఞానం మీకు లభిస్తుంది, అదే స్పిరిచువల్ బుక్స్ యొక్క గొప్పతనం.

ప్రతి పుస్తకంలో మీరు నేర్చుకోవాల్సిన విషయం ఏదో ఒకటి ఉంటుంది. అయితే మీరు చేసే ప్రతి పని ప్రతి కర్మ నిష్కామంగా చేయాలి. "నాకేం లాభం?" అనే భావం ఉండకూడదు. "నేను చేస్తున్నాను" అనే భావం కూడా ఉండకూడదు. " నా చేత చేయించబడుతుంది" అనే భావంతో చేయాలి. అలా చేస్తే, మీరు చేసే పుణ్య కర్మలు కూడా శ్రేయో కర్మలుగా మారిపోతాయి.

ఉదాహరణకు మూడు రోజుల వర్క్‌షాప్ చేస్తున్నాం. "నేను చేస్తున్నాను", "మా వారు చేస్తున్నారు" అని అనుకుంటే అది పుణ్య కర్మగా మిగిలిపోతుంది.  కానీ "భగవంతుడు మాకు ఇచ్చిన అవకాశం ఇది" అని భావిస్తే, అది శ్రేయో కర్మగా మారుతుంది.

ఒక్కొక్కటిగా అన్నీ జరిగాయి మొదట గుడి, తర్వాత ధ్యాన మందిరం, ఆ తర్వాత  పత్రి గారు వచ్చారు. పత్రి గారికి రాఘవరావు గారు నచ్చటం, ఆ తర్వాత ధ్యాన ప్రచారం ప్రారంభమైంది.

గురువు అనుగ్రహం పొందినవాడు  ఉన్నత శిష్యుడు అవుతాడు. నేను రాఘవరావు గారిని చూసినప్పుడు నాకు అర్థమైంది గురువు ఎవరిని ఎలా ఎంపిక చేస్తాడో వారు చాలా గొప్పవారు అవుతారని. పత్రి సార్ ఆయనను చూసి, “ఎన్నో రోజులు నీకోసం వెతికాను, ఇప్పుడు దొరికావు” అన్నారు.

అదే విధంగా వివేకానందుడు వచ్చినప్పుడు, రామకృష్ణ పరమహంస కూడా “ఎన్నో రోజులుగా నీ కోసం ఎదురు చూస్తున్నాను” అన్నారు. ఎందుకంటే అనేక శిష్యులు ఉన్నా, విదేశాలకు వెళ్లి గురువు సందేశాన్ని తీసుకెళ్లగల శక్తి వివేకానందుడిలో ఉంది. అలాగే, గురువు ఒక శిష్యుడిని గుర్తిస్తాడు ఆయనలో ఉన్న శక్తి, గత సంస్కారాలు, భవిష్యత్తు పని చూసి ఎంపిక చేస్తాడు.

అందుకే ఈ 3 రోజుల వర్క్‌షాప్ ఇన్ని సంవత్సరాలుగా జరుగుతుతోంది. ఇది పత్రి గారికి ముందే తెలుసు, ఇది పరమాత్మ సంకల్పం. అందుకే ఈ జన్మలోనే ప్రారంభించినట్లు కనిపించినా, రాఘవరావు గారు గత జన్మలలోనే సిద్ధమై, ఈ జన్మలో పని చేయడానికి వచ్చి ఉంటారు. రామకృష్ణ పరమహంస వివేకానందుని సెలెక్ట్ చేసుకున్నట్టు పత్రి గారు అలా సెలెక్ట్ చేసుకున్నారు.

ఇవన్నీ కూడా మేము చేయడం కాదు. ఆ పరమాత్మే గురువులను భూమిమీదకు పంపించి చేయించాల్సిన పనులన్నీ చేయిస్తున్నారు. అందుకే గురువు మెచ్చిన శిష్యుడు, గురువు చెప్పగానే ఆ పనిని పూర్తిగా ఆచరిస్తాడు.

మరి వివేకానంద ఎలా తిరిగాడో చూడండి. అలాగే రాఘవరావుగారు కూడా పత్రి గారు  పరిచయం అయిన దగ్గర నుంచి గంటల తరబడి ధ్యానం చేస్తూ వచ్చారు. తరువాత పత్రిగారు “మీరు మీ కోసం రాలేదు, అందరికీ

జ్ఞానం అందించడానికి వచ్చారు” అని చెప్పగానే, రెండో మాట లేకుండా ధ్యాన ప్రచారం చేసాము.

ఈ విధంగా చూస్తే, ఎంతో మంది శిష్యులకు గురువు నచ్చుతాడు. కానీ గురువు మెచ్చిన శిష్యులు మాత్రం కొద్దిమందే ఉంటారు. ఇప్పుడు మీరు ఈ స్థాయిలో నేర్చుకుంటున్నారు. భూమిమీదే ఉంటూ అన్ని పనులు చేస్తున్నారు. కాని ప్రపంచంలో ఉండి మీరు చేసే ప్రతి కర్మ ఎరుకను కోల్పోయినప్పుడు “నేను చేస్తున్నాను” అని అనిపిస్తుంది. కానీ ఎరుకలో ఉన్నప్పుడు “ఇది నా చేత జరిపించబడుతోంది అని భావిస్తారు.

ఎప్పుడైతే మీ ధ్యానం పరాకాష్టకు చేరుతుందో, అప్పుడు జ్ఞాని ప్రాపంచిక విషయాలను విషతుల్యంగా భావిస్తాడు. అంటే ప్రాపంచిక భోగాల పట్ల అతనికి ఆసక్తి ఉండదు. ఒక జ్ఞాని భూమిమీద అన్ని పనులు చేస్తూనే ఉన్నా, చేయనట్టే ఉంటాడు. అతనికి విరక్తి ఉండదు, ఆసక్తి ఉండదు, చేయడం తన కర్తవ్యం అని భావించి చేస్తాడు.


జ్ఞాని అంటే కోపం లేనివాడు, అలాగే అనురాగం కూడా లేనివాడు. తింటున్నా తిననట్టే ఉంటాడు. ఈ స్థితినే మహా భక్తి, మహా త్యాగం అంటారు. అతను ఎక్కడ ఉన్నా, ఏ పని చేసినా, ఆ విషయాలపై మమకారం కలగదు. పని చేస్తున్నా, తింటున్నా, ఏది చేసినా, తన దృష్టి ఎప్పుడూ ఆత్మ వైపే ఉంటుంది. అందుకే జ్ఞాని చేసే పనులు అన్నీ కర్తవ్య కర్మలే కానీ కామ్య కర్మలు కావు.

అలాగే యోగులు కూడా భూమిమీదకు వచ్చి చేసే ప్రతి పుణ్య కర్మను కోరికతో చేయరు. కర్తవ్యంగా చేస్తారు. అందుకే వారికి కామ్య కర్మలు విషయ కర్మలుగా మారిపోతాయి. కానీ కర్తవ్య కర్మలు శ్రేయో కర్మలుగా మారి జ్ఞానాని పైకి తీసుకు వెళ్తాయి.

ఒక జ్ఞాని భూమిమీదకు వచ్చి అన్ని విషయాలను తెలుసుకున్న తరువాత, వివేకం మరియు వైరాగ్యంతో జీవిస్తాడు. ప్రాపంచిక లాభాల కోసం

పనులు చేస్తున్నట్టు కనిపించినా, అవి తన కోసం కాదు  కర్తవ్యంగా చేస్తాడు. “నేను భూమిమీదకు వచ్చాను కాబట్టి ఇది నా కర్తవ్యం” అనే భావంతో చేస్తాడు.

ప్రతి జీవుడు మానవ రూపం ధరించినప్పుడు ధ్యాన సాధన కోసం వస్తాడు. ధ్యానం చేయడం అతని కర్తవ్యం. “నేను జీవుడు కాదు  నేను దేవుడిని” అని తెలుసుకోవడానికి ఒకే ఒక్క మార్గం ధ్యాన సాధన. సాధన చేస్తూ, గురువు ద్వారా జ్ఞానాన్ని గ్రహించినప్పుడు, “నేను ఎందుకు మానవ జన్మ తీసుకున్నాను?” అనే ప్రశ్నకు సమాధానం లభిస్తుంది. “నా స్వస్వరూపాన్ని తెలుసుకోవడానికి, నేను దేవుడిని అని తెలుసుకోవడానికి” అని అర్థమవుతుంది.

బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి  దంపతులచే

**ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం**

భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.

నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం,
ఉండి రోడ్, భీమవరం.

ప్రవేశం :  మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం

రిజిస్ట్రేషన్ కొరకు : ***సింధూర, సెల్: 8555995217***

# జీవించి వున్న గురువునే పట్టుకోవాలి?

సద్గురువులు ఎందుకు జ్ఞానాన్ని అందరికీ పంచుతారు అనే విషయం తెలుసుకుందాం.

సద్గురువులు తమ అసలు స్వరూపమైన ఆత్మను తెలుసుకున్న వారు అంటే ఆత్మ దర్శనం పొందిన వారు.

ఈ భూమిపై ఉన్న అందరూ దుఃఖం అనుభవిస్తున్నవారే. ధనం ఉన్నవారికి ఒక బాధ, ధనం లేని వారికి మరో బాధ. ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, కోరికలు ఇలా ప్రతి ఒక్కరూ ఏదో ఒక విధంగా బాధపడుతూనే ఉంటారు, “దేవుడు నా తలరాతను ఇలా రాశాడు” అని అనుకుంటూ బాధలోనే జీవిస్తారు.

కానీ సద్గురువు దగ్గర జ్ఞానాన్ని పొందుతూ, ధ్యానం చేస్తూ “దుఃఖం అన్నది బయట పరిస్థితుల వల్ల కాదు, తన అసలు స్వరూపాన్ని మరిచిపోవడం వల్లే” అని తెలుసుకుంటాడు.

అయితే సద్గురువు ఈ జ్ఞానాన్ని  ఎందుకు పంచుతాడు? అంటే అందరూ దుఃఖం నుండి బయటపడాలనే  ఉద్దేశ్యంతో!

అందుచేత ఎవరైనా సరే జ్ఞానం పొందాలి అంటే, జీవించి ఉన్న సద్గురువుల ద్వారా మాత్రమే జ్ఞానాన్ని పొందగలరు. మరణించిన గురువుల ఫోటోలు పెట్టుకుని పూజ చేసినా, మీరు జ్ఞానాన్ని పొందలేరు. ఈ సృష్టిలో జ్ఞానం చెప్పగలిగే శక్తి సద్గురువులకు మాత్రమే ఉంటుంది.

మరి సద్గురువులు అంటే  ఆత్మ గురించి బోధించి, మనిషికి తన నిజ స్వరూపాన్ని తెలియజేసే వారినే సద్గురువులు అంటారు. జ్ఞానం పొందితేనే మానవునిలో దుఃఖం తొలగుతుంది. అజ్ఞానం ఉన్నంత వరకు మనిషి దుఃఖ పడుతూనే ఉంటాడు. ఎప్పుడో ఈ భూమిపై సత్యం, ధర్మం బోధించి

వెళ్ళిపోయిన మహానుభావుల ఫోటోలను పూజించడం వల్ల జ్ఞానం అంటే ఏమిటో తెలియవచ్చు, కానీ అనుభవంలోకి రాదు. అంతేకాదు జీవించి ఉన్న సద్గురువు మీకు వచ్చే సందేహాలు తొలగించగలరు, జ్ఞానమార్గంలోని సూక్ష్మాలు తెలియచేసి మీరు తొందరగా ఎదగడానికి తోడ్పడతారు. అంతేకాదు జీవించి ఉన్న సద్గురువు మీలోవున్న తప్పులు, లోపాలు నిర్మొహమాటంగా సరిచేసి మిమల్ని సరైన దారిలో నడిపిస్తారు. ఆ అవకాశం గతించిన గురువు వల్ల సాధ్యం కాదు.

జీవించి ఉన్న సద్గురువు ఎన్నో గ్రంథాలనుంచి, ఎంతోమంది నుంచి ఎంతో జ్ఞానాన్ని, ఎన్నో అనుభవాలను పొందినవారు, తీవ్రసాధన చేసినవారు.

గతించిన గురువు బోధించిన జ్ఞానం యొక్క అంతరార్థాలు వివరించగల శక్తి జీవించి ఉన్న సద్గురువులకు మాత్రమే ఉంటుంది.

అందుచేత జ్ఞానం ఎప్పుడు వస్తుంది అంటే, జీవించి ఉన్న గురువులను ఆశ్రయించినప్పుడు మాత్రమే వస్తుంది. ఎందుకంటే జీవించి ఉన్న సద్గురువే శిష్యుని సందేహాలను తీర్చి, సరైన మార్గాన్ని చూపగలడు.

మీకు ఒక ఉదాహరణ చెప్తాను. గతించిన సంగీత విద్వాంసుడు వ్రాసిన పుస్తకం చదువుతూ సంగీతం నేర్చుకోగలరా? సంగీత విద్వాంసులు కాగలరా? ఆలోచించండి. మీ స్వరాలలో లోపాలు జీవించివున్న సంగీత విద్వాంసుడు మాత్రమే తెలుసుకుని సరిచెయ్యగలడు. అందుచేత గతించిన గురువులు గొప్పవారే కాని మీ సాధనలో లోపాలు, మీ సందేహాలు తొలగించగల గురువు జీవించివున్న సద్గురువు మాత్రమే అని తెలుసుకోవాలి.

అందుకే అవతార్ మెహర్ బాబావారు జీవించి ఉన్న సద్గురువు అవశ్యకత గురించి బోధించడం జరిగింది. ఆయన ఏమన్నారంటే?

గురువు సాధకుని యొక్క ఆధ్యాత్మిక ప్రయాణం నిర్దిష్టంగాను

సురక్షితంగాను ఉండేటట్లు ప్రయత్నిస్తాడని చెప్పారు. అంతేకాదు ఆ సాధకుడు అంటే శిష్యుడు గమ్యం చేరడానికి తీసుకునే కాలవ్యవధిని తగ్గించడానికి తోడ్పడుతాడని కూడా చెప్పడం జరిగింది. ఆయన ఇంకా ఏమన్నారంటే? సాధకుడు తన అన్వేషణ ద్వారా స్వతంత్రంగా చాలా దూరం ఈ ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించవచ్చు కానీ గురువు యొక్క సహాయం లేకుండా ఆరవ భూమికను దాటడం అసాధ్యం. మధ్యంతర భూమి కలలో కూడా చిక్కుకుపోవచ్చు. కానీ గురువు అలా చిక్కుకొని పోకుండా చేసి ఆధ్యాత్మిక మార్గంలో నిండి ఉన్న పతనాల నుండి ప్రమాదాల నుండి సాధకుని రక్షిస్తాడని చెప్పారు.

అందుచేత జీవించి ఉన్న సద్గురువు యొక్క సహాయం చాలా అవసరం అని మెహర్ బాబా వారు చెప్పడం జరిగింది.

మరి శిష్యుడు జ్ఞానం ఎందుకు బోధిస్తాడు? అంటే తాను గురువు దగ్గర ఏ జ్ఞానాన్ని నేర్చుకున్నాడో, ఆ జ్ఞానాన్ని పది మందికి పంచాలి అని గురువును చూసి నేర్చుకుంటాడు. గురువు చెప్పడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్న శిష్యుడు, “పంచింది పెంచబడుతుంది” అనే సత్యాన్ని కూడా గురువు దగ్గర నేర్చుకుంటాడు. మరి సద్గురువు ఎందుకు గొప్పవాడయ్యాడు? ప్రజల దృష్టిలో గురువు ఎందుకు దైవంగా నిలుస్తున్నాడు? అంటే శిష్యులకు జ్ఞానాన్ని బోధించి వారిని కూడా గురువులుగా చేయడం వల్ల. అంతేకాదు దైవాన్ని చూపించగలిగేది గురువు మాత్రమే అనే సత్యాన్ని శిష్యుడు ఎప్పుడైతే గ్రహిస్తాడో, తాను పొందిన జ్ఞానాన్ని పది మందికి పంచడం ప్రారంభిస్తాడు. దీనిని ఒక మహా సంకల్పంగా తీసుకుంటాడు.

అందుకే ఈ సృష్టిలో ఎవరైనా సరే జీవించి ఉన్న గురువులను ఆశ్రయించినప్పుడే జ్ఞానాన్ని పరిపూర్ణంగా నేర్చుకోగలరు. కానీ “మా ఇంట్లో

బాబా ఫోటో ఉంది", "మా ఇంట్లో వెంకటేశ్వరస్వామి ఫోటో ఉంది" అని రకరకాల ఫోటోలు పెట్టుకుని పూజ చేసినంత మాత్రాన జ్ఞానం రాదు. అలా చేయడం వల్ల భక్తి పెరగవచ్చు, కానీ ఆత్మజ్ఞానం మాత్రం జీవించి ఉన్న గురువు ద్వారానే వస్తుంది. మరి శిష్యులు జ్ఞానం పొందిన తరువాత ఇతరులకు ఎందుకు బోధిస్తూ ఉంటారు?

ఎందుకంటే వారు గురువు దగ్గర మొదట నేర్చుకున్న సత్యం ఏమిటంటే ఈ సృష్టిలో దుఃఖానికి కారణం అసలైన సత్యాన్ని పట్టుకోకపోవడమే అని. మనిషి తన నిజ స్వరూపాన్ని మరిచిపోవడం వల్లే బాధపడుతున్నాడు, అందుకే ఆ సత్యాన్ని ఇతరులకు కూడా తెలియజేయాలి అని భావిస్తారు. ప్రతి సద్గురువుకూ సత్యాన్ని చెప్పగలిగే శక్తి ఉంటుంది, అలాగే అందరిలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, దుఃఖాన్ని తగ్గించే శక్తి కూడా వారికే ఉంటుంది.

ఎందుకంటే ఈ సృష్టిని చేసిన భగవంతుడు ప్రపంచంలో దుఃఖాన్ని ఉంచాడు, సుఖాన్ని ఉంచాడు. కానీ శాశ్వతమైన ఆనందాన్ని మాత్రం తన దగ్గరే ఉంచుకున్నాడు. ప్రజలందరూ సుఖాల కోసం, సంతోషాల కోసం పరుగులు తీస్తూ, సత్యం కాని దాన్ని సత్యం అని భావిస్తూ, అసత్యం వైపు పయనిస్తూ జీవిస్తున్నారు. అందుకే వారి జీవితాల్లో దుఃఖాలు పోవడం లేదు. గమనిస్తే, "ఈ శరీరమే నేను" అని అనుకునే అజ్ఞానమే దుఃఖానికి కారణం అయింది. మానసిక భ్రాంతులు, భ్రమలు, తీర్చుకోవడానికి చేసే ప్రయత్నాలే దుఃఖానికి కారణమయ్యాయి.

ఈ ప్రపంచంలో అనంతమైన దుఃఖం ఉంది. అల్పమైన సుఖం ఉంది. ఈ దుఃఖం ఎప్పుడు పోతుంది అంటే, జీవించి ఉన్న సద్గురువులు మీ జీవితంలోకి వచ్చి, వారి దగ్గర మీరు సత్యాన్ని నేర్చుకున్నప్పుడు మాత్రమే మెల్లి మెల్లిగా దుఃఖం పోతుంది. ఎవరైతే సత్యాన్ని ఆశ్రయిస్తారో వారే

ధర్మవంతమైన జీవితాన్ని జీవిస్తారు.

సత్యాన్ని తెలుసుకోవడం ఒకటి, ధర్మాన్ని ఆచరించడం ఇంకొకటి. అసత్యాన్ని ఆశ్రయించినవారు ధర్మవంతమైన జీవితాన్ని జీవించలేరు. సత్యాన్ని ఆచరించిన వాడే, సత్యంలో జీవించిన వాడే ధర్మాన్ని ఆచరిస్తాడు. సత్యం మరియు ధర్మం పక్షికి రెండు రెక్కల లాంటివి. ఈ రెండూ కలిసినప్పుడే మనిషి ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగగలడు. సృష్టి అంతా ఒకటే ఆత్మ స్వరూపం అని తెలుసుకున్నప్పుడు జ్ఞాని అమితమైన ఆనందాన్ని పొందుతాడు. ఎందుకంటే అందరూ ఆత్మస్వరూపులే అని గ్రహిస్తాడు.

మరి ఆత్మ స్వరూపులైన వారు ఆనందంగా ఎందుకు జీవించడం లేదు? ఎందుకంటే వారు ఆశ్రయించవలసిన దాన్ని ఆశ్రయించకుండా, "నేను శరీరం", "నేను మనసు", "నేను బుద్ధి" అని భావిస్తూ వాటి వెనుక పరుగులు తీస్తున్నారు. ఈ మూడింటికీ ఏదైతే శక్తిని ఇస్తుందో, ఏదైతే సాక్షిగా గమనిస్తుందో, అదే ఆత్మ, ఆ ఆత్మే భగవంతుడు. శక్తిని ఇచ్చేదాన్ని వదిలి, ఆ శక్తి వల్ల పనిచేస్తున్న శరీరం, మనసు, బుద్ధిని ఆశ్రయించినంత కాలం దుఃఖం పోదు. కానీ ఈ మూడింటికీ శక్తిని ఇస్తున్న ఆత్మను ఆశ్రయిస్తే ఆనందం వస్తుంది అనే పరమ సత్యాన్ని గురువు దగ్గర నేర్చుకున్నప్పుడు శిష్యుడు జ్ఞానిగా మారడం ప్రారంభిస్తాడు.

అప్పుడు అతను తెలుసుకుంటాడు  మానవ జన్మ ఒక ఉన్నతమైన ఆశయం కోసం వచ్చిందని. ఆ ఉన్నతమైన ఆశయం ఏమిటంటే, దేహం ఉండగానే దేహాన్ని సృష్టించిన వాడిని తెలుసుకోవడం. ఆ ఆశయంతోనే ఆత్మ భూమి మీదకు వస్తుంది. కానీ భూమిమీద మాయలో పడిపోయిన మానవుడు, "నేను శరీరం", "నేను మనసు", "నేను బుద్ధి" అని భావిస్తూ బంధాలలో ఇరుక్కొని దుఃఖిస్తూ జీవిస్తాడు. అప్పుడు "భగవంతుడా! నాకు ఈ కష్టాలు

ఎందుకు వచ్చాయి?" అని బాధపడుతుంటాడు. ఆ సమయంలో భగవంతుని కృప వల్ల ఒక సద్గురువు జీవితంలోకి వచ్చి సత్యాన్ని బోధిస్తాడు. "నీవు శరీరం కాదు. నీవు మనసు కాదు. నీవు బుద్ధి కాదు. ఈ మూడింటికీ శక్తిని ఇస్తూ, సాక్షిగా గమనిస్తున్నదే నీవు" అని గురువు బోధిస్తాడు. అప్పుడు శిష్యుడు తెలుసుకుంటాడు "ఓహో! నేను ఈ మూడు కాదు. నేను ఆత్మను, ఆత్మోద్ధరణ కోసం ఈ మానవ జన్మ తీసుకున్నాను", "నేను ఎవరో తెలుసుకోవడానికే ఈ మానవ జన్మ తీసుకున్నాను" అని గ్రహిస్తాడు. మానవుడికి ఉన్న ఈ అర్హత మరే జీవికి లేదు.

కాబట్టి ఈ మానవ జన్మ ఉన్నప్పుడే మీరు ఈ శరీరంతో సాధన చేయాలి, మనసుతో మంచి సంకల్పాలు ఏర్పరచుకోవాలి, బుద్ధితో మంచి నిర్ణయాలు తీసుకోవాలి. అందుకే మానవుడికి శరీరం, మనసు, బుద్ధి ఇవ్వబడ్డాయి.

ఈ మనసు గాఢనిద్రలో తప్ప ఎప్పుడూ చంచలంగానే ఉంటుంది. మనిషి గాఢనిద్రలో ఉన్నప్పుడు మనసు పనిచేయదు. మళ్లీ మేల్కొన్నప్పుడు శరీరంతో తాదాత్మ్యం పొంది ప్రపంచం వైపు తిరిగి అనంతమైన దుఃఖాన్ని పొందుతుంది. అది అనంతమైన దుఃఖాన్ని అనుభవిస్తున్నా, ఆ దుఃఖానికి అసలు కారణం ఏమిటి అన్నది ఆలోచించదు. కానీ ఎప్పుడైతే గురువు దగ్గర "నేను శరీరం కాదు, నేను మనసు కాదు, నేను బుద్ధి కాదు, నేను ఆత్మను" అనే పరమ సత్యాన్ని తెలుసుకుంటారో, అప్పటి నుండి ఆత్మోద్ధరణకు కావలసిన సాధన, కావలసిన జ్ఞానం పొందడం ప్రారంభమవుతుంది. "ఈ మానవ జన్మ నేను ఎవరో తెలుసుకోవడానికే వచ్చింది" అనే సత్యాన్ని గ్రహించినప్పుడు జీవితం మారడం మొదలవుతుంది.

అలా జ్ఞానం పొందుతూ ఉన్నప్పుడు, ఆత్మ శక్తి క్రమంగా

పెరుగుతుంది. ఆత్మ శక్తి ధ్యానం ద్వారా వస్తుంది. ఆత్మజ్ఞానం గురు బోధ ద్వారా, స్వాధ్యాయం ద్వారా వస్తుంది. ఈ రెండింటిని పొందుతూ ఉన్నప్పుడు మీ నుండే ఆనందం వస్తుంది. అందరూ ఆత్మలే అయితే, అందరూ ఆనందంగా జీవించాలి. కానీ ఈ సత్యం తెలియక "నేను దేహం" అని భావిస్తూ అసత్యంలో జీవించడం వల్లే ప్రజలు దుఃఖంలో ఉన్నారు. ఈ చిన్న సత్యం తెలిసిన అందరూ ఆనందంగా జీవించగలరు అని శిష్యుడు జ్ఞానవంతుడు అయినప్పుడు ఈ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకుంటాడు.

అప్పుడు తాను పొందిన జ్ఞానాన్ని ఇతరులకు కూడా పంచి, వారి దుఃఖాన్ని పోగొట్టాలని తపన పడతాడు. ఎప్పుడైతే జ్ఞానవంతుడు అవుతాడో, అప్పటి నుండి ఆ జ్ఞానాన్ని పది మందికి బోధించి వారి దుఃఖాన్ని పోగొట్టాలని తపన పడతాడు. అందుకే ఎవరైనా సరే జీవించి ఉన్న సద్గురువులను ఆశ్రయించాలి. వారిని పట్టుకున్నప్పుడే ఆనందం లభిస్తుంది. జీవించి లేని గురువుల బొమ్మలను ఎన్ని పట్టుకున్నా, సత్యం బోధపడదు, జ్ఞానం తెలియదు.

మరి మీరు జ్ఞానవంతులు అయిన తరువాత ఈ జ్ఞానాన్ని పది మందికి పంచాలి. ఎందుకంటే మీరు ఒక సత్యాన్ని తెలుసుకున్నారు జ్ఞానం ఇవ్వగలిగేది జీవించి ఉన్న గురువే అని. ఏ ఫోటో, ఏ విగ్రహం మీకు జ్ఞానాన్ని నేర్పదు. గురువు దగ్గర శిష్యుడు అభ్యసించాలి, సృష్టిలో ఎవరిని చూసినా, గొప్ప గురువుల దగ్గరకు వెళ్ళి నేర్చుకున్న వారే. జీవించి ఉన్న గురువుల దగ్గరకు వెళ్లి ఎన్నో సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అందుకే ఈ భూమిమీద ప్రతి ఒక్కరూ జీవించి ఉన్న గురువుల దగ్గరే జ్ఞానం పొందగలరు.

అంతేకాదు జీవించి ఉన్న గురువులే జ్ఞానం ఇవ్వగలరు అని మీరు అర్థం చేసుకున్న తర్వాత, మీరు ఒక్క క్షణం కూడా ఖాళీగా ఉండలేరు. ఎప్పుడూ ఎవరికో ఒకరికి ఏదో ఒకటి బోధిస్తూ, మీ జ్ఞానాన్ని పంచుతూ ఉంటారు.

అందుకే జ్ఞానం పొందిన శిష్యులు ఒక ఉన్నతమైన ఆదర్శంతో జీవిస్తారు. ఆ ఆదర్శం ఏమిటంటే "నా శక్తి మేరకు నా గురువు ఇచ్చిన జ్ఞానాన్ని కొంతమందికైనా నేర్పించి, వారి దుఃఖాన్ని పోగొట్టాలి" అనే ఆదర్శం. ఈ ఆదర్శాన్ని శిష్యుడు గురువును చూసి నేర్చుకుంటాడు. గురువు ఏ విధంగా జ్ఞానాన్ని పంచి అందరి దుఃఖాన్ని పోగొడుతున్నాడో చూస్తూ శిష్యుడు కూడా అదే మార్గంలో నడుస్తాడు.

గౌతమబుద్ధుడిని చూస్తే, ప్రపంచంలో దుఃఖాన్ని చూసి "ఈ దుఃఖానికి కారణం ఏమిటి?" అని తెలుసుకోవడానికి బయలుదేరాడు. చివరకు దుఃఖానికి కారణాన్ని తెలుసుకున్నాడు. అలాగే పత్రి గారిని చూస్తే, తాను గురువు దగ్గర నేర్చుకున్న జ్ఞానాన్ని అందరికీ పంచితే ప్రపంచంలో దుఃఖం కొంతైనా తగ్గుతుందని భావించి జీవితాన్ని అంకితం చేశారు. ఉద్యోగానికి కూడా రాజీనామా చేసి, లక్షల మందికి జ్ఞానాన్ని బోధించారు. అదే ఆదర్శంగా తీసుకుని రాఘవరావు గారు కూడా పత్రి గారు పరిచయం అయిన దగ్గర నుండి "ఎంత నేర్చుకుంటే అంత చెప్పాలి" అనే ఆశయంతో ముందుకు సాగుతున్నారు. ఎందుకంటే జ్ఞానం పూర్ణంగా పొందిన వారికే ఎదుటివారి దుఃఖాన్ని పోగొట్టాలి అనే ఆశయం కలుగుతుంది. జ్ఞానం లేకపోతే, "శరీరమే నేను" అనే అజ్ఞానంలో జీవిస్తే, ఎవరి ఆనందం గురించి కూడా ఆలోచించరు.

కానీ "నేను ఆత్మను" అని తెలుసుకుని ఆత్మ శక్తిని పెంచుకున్నప్పుడు, "అందరూ బాగుండాలి" అనే భావం కలుగుతుంది. అప్పుడు "నేను కూడా జ్ఞానాన్ని పంచాలి" అనే ఆశయం ఉంటుంది. మీరు కూడా జ్ఞానం బాగా పెంచుకున్నప్పుడు ఎవరికీ చెప్పకుండా ఉండలేరు. లోపల ఉన్న ఆత్మే చెప్తుంది "నువ్వు శాంతిగా ఉన్నావు, సుఖంగా ఉన్నావు, ఆనందంగా ఉన్నావు. మరి వాళ్లు కూడా అలానే ఉండాలి కదా!" అని. అప్పుడు మీరు భూమిమీదకు

వచ్చిన అసలు ఉద్దేశం అర్థమవుతుంది. మీరు తెలుసుకున్న సత్యాన్ని పది మందికి పంచాలి. తెలుసుకున్నదాన్ని పంచకుండా వెళితే, మళ్ళీ పంచడానికి భూమిమీదకు రావాలి. అది భగవంతుని నిర్ణయం. నేర్చుకున్న జ్ఞానాన్ని పది మందికి పంచాలి అనేది గురువు నిర్ణయం కాదు, భగవంతుని నిర్ణయం. అందుకే జ్ఞాని ఎప్పుడూ ఒక్క క్షణం కూడా ఖాళీగా ఉండడు.

ఎప్పుడు ఎవరికో ఒకరికి జ్ఞానం నేర్పాలి, నేర్పాలి అనే నిరంతర తపనతోనే జ్ఞాని జీవిస్తాడు. ఎందుకంటే పూర్ణజ్ఞానం పొందిన జ్ఞానికి ఎవరు దుఃఖంలో ఉన్నా, వారు దుఃఖపడుతున్నప్పుడు తానే దుఃఖపడుతున్నట్టుగా అనుభూతి కలుగుతుంది. అందుకే నిజమైన జ్ఞానులు ఊరికే ఉండరు. తాను పొందిన జ్ఞానాన్ని ఎదుటి వారికి కూడా అందించాలనే తపనతో జీవిస్తారు.

ఎందుకంటే ఎదుటివారు కూడా ఆత్మే, కానీ అజ్ఞానం వల్ల దుఃఖంలో ఉన్నాడు అని వారికి స్పష్టంగా తెలుసు. అజ్ఞానంలో ఉన్న ప్రతి మానవుడికి దుఃఖం ఉంటుంది. కానీ జ్ఞానం వచ్చిన తరువాత మనిషి దుఃఖంలో మునిగిపోడు. ఒకవేళ కష్టాలు వచ్చినా, "ఇది కర్మ ఫలం" అని అర్థం చేసుకొని తన శక్తితో అనుభవిస్తూ ఉంటాడు. సాధనను వదలడు, జ్ఞానాన్ని వదలడు.

అందుకే ఆత్మజ్ఞానం పొందాలి అంటే జీవించి ఉన్న సద్గురువు అవసరం అనే సత్యాన్ని మీరు గ్రహించినప్పుడు, మీరు కూడా జ్ఞానం నేర్చుకుంటూ జ్ఞానులుగా ఎదగడం ప్రారంభిస్తారు. ఎదుటివారి దుఃఖాన్ని తొలగించే శక్తి మీలో కూడా ఉంది అని మీరు ఎప్పుడైతే అర్థం చేసుకుంటారో, అప్పటి నుంచి ఒక్క క్షణం కూడా ఈ జ్ఞానాన్ని ఇతరులకు చెప్పకుండా ఉండలేరు.

ఎందుకంటే జీవించి ఉన్న గురువు దగ్గర నేర్చుకునే జ్ఞానం జీవంతో నిండినది. భూమి మీద లేని గురువులు తమ కాలంలో చెప్పవలసినది చెప్పి

వెళ్లిపోయారు. ఇప్పుడు ఆ జ్ఞానాన్ని జీవంగా నిలబెట్టాల్సిన బాధ్యత శిష్యులదే. వారు నేర్చుకున్నది పంచాలి. పత్రి సార్ ఎన్నో సార్లు ఒక మాట చెప్పేవారు. "నేను ఎన్నో సొసైటీలు చూశాను. వాటిలో ఉన్న లోటు పాట్లు లేకుండా ఈ సొసైటీని నిర్మిస్తున్నాను" అని. ఆయన ఎప్పుడూ, "మీరు ఎంత నేర్చుకున్నారో అంత పంచండి" అని చెప్పేవారు.

ఎందుకంటే మనిషికి రెండు అవకాశాలు ఉంటాయి. ఒకటి నేర్చుకోవడం, రెండోది చెప్పడం. మీరు చెప్పడం ప్రారంభించినప్పుడే నేర్చుకోవడంలో మరింత శ్రద్ధ పెరుగుతుంది. ఒకవేళ ప్రతిరోజూ వింటూ మాత్రమే ఉండి, చెప్పకుండా ఉంటే, విన్నది మెల్లగా మరిచిపోతారు. కానీ ఎప్పుడైతే మీరు చెప్పడం ప్రారంభిస్తారో, ఆ జ్ఞానం జీవంగా మారుతుంది, పరంపరగా కొనసాగుతుంది.

అందుకే జ్ఞానం పొందాలి అంటే జీవించి ఉన్న గురువుల అవసరం ఉందని తెలుసుకున్న తరువాత, మీరు ఎంత నేర్చుకుంటే అంత ఎదుటి వారికి చెప్పడానికి ప్రయత్నించాలి. కానీ "నాకు తెలుసు" అని ఇంట్లో కూర్చుంటే, మెల్లగా అహంకారం మనసులో చోటు చేసుకుంటుంది. అహంకారం ఎంత పెరుగుతుందో, ఆత్మజ్ఞానం అంత తగ్గిపోతుంది. అందుకే జ్ఞానులు తమ శిష్యులకు, **"మీకు తెలిసినది ప్రక్క వారికి చెప్పండి. వారి దుఃఖాన్ని కూడా తొలగించండి"** అని చెబుతారు.

వివేకానందుడు ఒక గొప్ప మాట చెప్పారు "మీరు ఇతరుల దుఃఖాన్ని తొలగిస్తే, మీకంటే పై స్థాయిలో ఉన్న శక్తి మీ దుఃఖాన్ని తొలగిస్తుంది" అని. మనుషులు తాము కేవలం ఈ శరీరమే అనుకుంటారు. కానీ జ్ఞానం కలిగినవారు, "మీరు కేవలం మానవులు కాదు, మాధవులు" అని గుర్తు చేస్తారు. చాలామంది మహనీయులు ఒక మాట చెబుతారు "పశు జన్మ నుంచి

మానవ జన్మ రావడం చాలా కష్టం.” ఎన్నో జన్మల తరువాత మానవ జన్మ లభిస్తుంది. కానీ మానవ జన్మ వచ్చిన తరువాత మాధవ స్థితికి ఎదగడం అంత కష్టం కాదు.జ గురువు ఇచ్చిన సాధనను, గురువు ఇచ్చిన జ్ఞానాన్ని మీరు సరిగ్గా ఆచరిస్తే, ఒక్క జన్మలోనే “నేను ఆత్మను” అనే అనుభూతి పొందవచ్చు. ఆ అనుభూతి కలిగిన క్షణం నుంచే మీరు మాధవ స్థితికి చేరుకున్నట్టే.

అందుకే పశు జన్మ నుంచి మానవ జన్మకు రావడం కష్టమైనా, మానవ జన్మ నుంచి మాధవ స్థితికి ఎదగడం కొద్ది జన్మల్లోనే సాధ్యమవుతుంది. ఇప్పుడు మీరు గ్రహించవలసిన విషయం ఏమిటంటే జీవించి ఉన్న గురువు దగ్గర ఎన్నో పాఠాలు నేర్చుకున్న తరువాత, మీరు కూడా ఒక గురువుగా ఎదిగి ఇతరులకు బోధించాలి. ముఖ్యంగా దుఃఖంలో ఉన్నవారికి, బాధల్లో ఉన్నవారికి ఈ జ్ఞానాన్ని అందించాలి. ఎందుకంటే ఆత్మజ్ఞానం, బ్రహ్మ జ్ఞానం పొందడానికి జీవించి ఉన్న గురువులే ఈ భూమిపై అవసరం. ఈ సృష్టికి మీరు ఉపయోగపడగలరని ఎప్పుడైతే మీరు భావిస్తారో, అప్పటి నుంచి మీ శక్తి మేరకు ఈ జ్ఞానాన్ని పంచడం ప్రారంభిస్తారు. “ప్రపంచమంతా మారిపోతుందా?” అని ఆలోచించాల్సిన అవసరం లేదు. “సృష్టి నాకు ఎంతమందికి చెప్పే అవకాశం ఇస్తుందో, అంత మందికి చెబుతాను” అనే భావంతో ముందుకు సాగాలి.

ఎందుకంటే జీవించి ఉన్న గురువే ఆత్మజ్ఞానాన్ని బోధించగలడు అనే సత్యాన్ని మీరు తెలుసుకున్నారు. కాబట్టి ఎవరికైనా ఆత్మజ్ఞానం లేదా బ్రహ్మ జ్ఞానం కావాలి అంటే జీవించి ఉన్న జ్ఞానులను ఆశ్రయించాలి. మరణించిన మహానుభావులు తమ కాలంలో చెప్పవలసిన సత్యాన్ని చెప్పారు. ఇప్పుడు మనం పత్రి గారి దగ్గర నేర్చుకొని ఎదుగుతున్నాం. అలాగే మన

ముందు కొత్త తరాలు నిలబడి ఉన్నాయి. వారికి కూడా ఈ సత్యం తెలియాలి. వారూ దుఃఖం నుండి బయటపడాలి. అందుకే ఇప్పుడు మీరు చెప్పాల్సిన సమయం వచ్చింది. మీరు పొందిన జ్ఞానాన్ని పది మందికి పంచాల్సిన బాధ్యత వచ్చింది. “నాకు సమయం లేదు”, “నాకు వీలు కాదు” అని చెప్పడం అజ్ఞానం.

ఒకప్పుడు ఇవన్నీ తెలియనప్పుడు నేను కూడా అలా అనుకున్నాను. కానీ ఈ మార్గంలోకి వచ్చిన తరువాత, ఇది ఎంత గొప్ప పని అనేది అర్థమవుతుంది. మీరు జ్ఞానాన్ని పంచడం ప్రారంభించినప్పుడు ప్రకృతి మిమ్మల్ని గుర్తిస్తుంది. గురువుగా ఎదగడానికి అవకాశం ఇస్తుంది. ప్రతి జ్ఞానికి గురువుగా ఎదిగే అవకాశాన్ని సృష్టి ఇస్తుంది. కానీ అవకాశం వచ్చినప్పుడు “నాకు కుదరదు” అని పక్కన పెడితే, మళ్లీ ఆ అవకాశం వస్తుందో లేదో తెలియదు.

అందుకే ప్రతి జ్ఞాని తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే ఆత్మజ్ఞానం, బ్రహ్మ జ్ఞానం బోధించాలి అంటే జీవించి ఉన్న జ్ఞానులే అవసరం. కాబట్టి మీరు గురువు దగ్గర నేర్చుకున్న జ్ఞానాన్ని పది మందికి పంచాలి. దేహ స్థితిలో, మనో స్థితిలో చిక్కుకుని దుఃఖంలో ఉన్నవారిని జ్ఞానంతో బయటకు తీసుకురావాలి. ఎందుకంటే వారి దుఃఖానికి కారణం అజ్ఞానం. ఆ అజ్ఞానాన్ని తొలగించే మార్గం జ్ఞానమే. జ్ఞానికి ఈ విషయాలన్నీ స్పష్టంగా తెలుసు. అందుకే జ్ఞానం పొందిన తరువాత ఇంట్లో కూర్చోవడం కాదు, అవకాశం ఉన్నంత వరకు అందరికీ చెప్పాలి.

మీ ఆశయం మీ ఆత్మను తెలుసుకోవడం. మీ ఆదర్శం అందరినీ దుఃఖం నుంచి బయటకు తీయడం. ఈ రెండు లక్ష్యాలతోనే మీరు ఈ జన్మలోకి వచ్చారు. ఇటువంటి ఆశయంతోటి, ఆదర్శంతోటి మానవ జన్మ తీసుకొని వచ్చిన మీ అందరిలో, ఈరోజు పత్రి గారి శిష్యులుగా ధ్యానం చేస్తూ జ్ఞానం పెంచుకోవడానికి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరూ, తన ఆత్మను

తెలుసుకోవాలనే ఆశయంతో, అందరూ బాగుండాలనే ఆదర్శంతోనే ఈ మార్గంలోకి వచ్చారు.

మీరు సాధన చేస్తూ శక్తిని పొందాలి. స్వాధ్యాయం చేస్తూ జ్ఞానాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే ఏ పని చేయాలన్నా శక్తి అవసరం. ఆ శక్తి ధ్యానం ద్వారా వస్తుంది. జ్ఞానం పొందడానికి కూడా శక్తి అవసరం. గ్రహణ శక్తి కావాలి. జ్ఞాన శక్తి కావాలి. అందుకే నిత్యం ధ్యానం చేయాలి. ఆ తరువాత మీరు పొందిన జ్ఞానాన్ని ఇతరులకు పంచి, అజ్ఞానంలో ఉన్నవారిని దుఃఖం నుంచి ఆనంద స్థితికి తీసుకురావడానికి కృషి చేయాలి. ఎందుకంటే మానవుడు జ్ఞానంతో జీవించినప్పుడే ప్రపంచం శాంతిగా ఉంటుంది.

## తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

# ఆధ్యాత్మిక జీవితం జారుడు మెట్లపై ప్రయాణంలాంటిది

ఈ ఆధ్యాత్మిక ప్రయాణంలో ఎదగాలి, ఎదిగిన వాళ్ళు మళ్లీ వెనక్కి పడిపోకుండా, దిగజారిపోకుండా ఉండాలి అంటే ఎలా ఉండాలో ఈవేళ తెలుసుకుందాం. ఈ సాధన, జ్ఞానం పొందడం అన్నది ఎట్లా ఉంటుందంటే జారుడు మెట్ల మీద ప్రయాణం లాంటిది. అంటే మెట్లు జారిపోతూ ఉంటాయి, కానీ అడుగు జాగ్రత్తగా వేసుకుంటూ మెట్లు ఎక్కవలసిందే.

మీ చుట్టూ ఉండే ప్రాపంచిక విషయాలు మిమ్మల్ని చాలా పరీక్షిస్తూ ఉంటాయి. మీరు ఎదుగుతున్నారా? ఎదిగినప్పుడు ఎలా ఉన్నారు? ఎలా ముందుకు సాగుతున్నారు? మీ మనసు ఏ విధంగా ఉంది? అని తెలుసు కోవడానికి ఈ ప్రకృతి మీ చుట్టూ ఎన్నో పరిస్థితుల ద్వారా మిమ్మల్ని పరీక్షిస్తుంది.

ప్రతి మానవుడికి ప్రాపంచిక జీవితం, ఆధ్యాత్మిక జీవితం రెండూ ఉంటాయి. ప్రాపంచిక జీవితం భూమిమీద పుట్టిన ప్రతి ఒక్కరూ అనుభవిస్తారు. కానీ ఆధ్యాత్మిక జీవితం విషయంలో లక్షల్లో ఒక్కరు మాత్రమే ప్రయత్నిస్తారు.

ఆ ప్రయత్నం చేసిన వాళ్ళలో కూడా కొద్దిమంది మాత్రమే ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటూ ముందుకు వెళ్తూ ఉంటారు. మరికొంతమంది వెనక్కి వచ్చేస్తూ ఉంటారు. దీనికి కారణం ప్రపంచంలోని ఆకర్షణలకు బానిసై, వాటికి లోనై తిరిగి వెనక్కి వచ్చే స్థితి కూడా ఉంటుంది.

మీరు గమనిస్తే ఆధ్యాత్మిక జీవితంలోకి వచ్చి చాలామంది వెనకబడి పోతూ ఉంటారు. ఎందుకంటే వారి పరిస్థితిని గమనించినప్పుడు అందరికీ అర్థమవుతుంది, ఈ మార్గంలో ఎన్నో పరీక్షలు ఉంటాయి. ఒక్కోసారి కుటుంబ పరిస్థితులు సాధనకు సహకరించవు.

ఆధ్యాత్మిక జీవితంలో పరీక్షలకు భయపడినవాడు వెనక్కి వచ్చేస్తాడు,

ముందుకు సాగలేదు. ఎందుకంటే ఒక్కొక్కసారి పరిస్థితులు ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటాయి. అవి తట్టుకోలేక చాలామంది వెనక్కి వెళ్లిపోతారు. ఎంత కష్టమైనా, ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా మార్చుకుంటూ ముందుకు సాగినవాడు మోక్షం పొందడానికి అర్హతను సంపాదిస్తాడు. ఎందుకంటే కష్టాలు వచ్చినా మధ్యలో కూడా మార్గాన్ని వదలకుండా నిలబడిన వాడే నిజమైన సాధకుడు.

ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నారు అంటే సత్య మార్గంలో ఉన్నారు అని అర్థం చేసుకోవాలి. ఇలా సత్య మార్గంలో ఉన్న మీరు దుష్టులతో సాంగత్యం చేయకూడదు. మరి దుష్టులు అంటే భాగవతంలో చెప్పిన పంచ మహాపాపాల్లోని ఏ ఒక్క గుణం ఉన్నా వారు దుష్టులే! మీ దృష్టిలో, ప్రపంచ దృష్టిలో వాళ్లు గొప్పవాళ్లు కావచ్చు. పేరు, ప్రతిష్ట, ధనం, అధికారం ఉండొచ్చు, కానీ సజ్జనుల దృష్టిలో మాత్రం వారు దుష్టులుగానే లెఖ్ఖ.

పంచ మహాపాపాలు అంటే హింస, అసత్యం, దొంగతనం, వ్యభిచారం, మత్తుమందు తీసుకోవడం లాంటి అలవాట్లు ఏమి చెప్తున్నాయంటే ఇందులో ఏ ఒక్క గుణం ఉన్నా మనిషి పతనమవడానికి కారణమవుతుంది.

హింస ఉన్నా అది పతనానికి కారణమే. హింస అంటే సాధారణంగా ఎవరినైనా బాధ పెట్టడం అని అనుకుంటారు. కానీ ఈ ఆధ్యాత్మిక మార్గంలో మాంస భక్షణ కూడా హింసే. కారణం జీవులను చంపడం, హింసకు గురి చేయడం.

ఎందుకంటే ఈ ఆత్మ పరిణామ క్రమంలో అన్ని రకాల జన్మలు తీసుకుని వచ్చిన మీరు ఏ జీవిని బాధ పెట్టకూడదు, ఏ జీవిని హింసించి చంపకూడదు. ఇప్పుడు చూడండి, చాలామంది మాంసాహారానికి అలవాటు పడిపోయారు. తినకూడదు అని భావించే ఇంట్లో పుట్టి కూడా, బయట స్నేహితుల బలవంతం వల్ల గానీ, వారి ప్రభావం వల్ల గానీ మాంసాహారం

అలవాటు చేసుకుంటున్నారు.

మరి తినే వాళ్ల ప్రక్కన ఉన్నప్పుడు, వారు ప్రతిరోజూ తింటూ ఉంటే "ఒక్కసారి టేస్ట్ చూడు", "ఒక్కసారి తింటే తప్పేంటి?", "తిని చూడు, దాని రుచి ఎంత బాగుంటుందో తెలుస్తుంది" అని చెప్పి అలవాటు చేసే వారు ఉంటారు, అలాగే అలవాటు చేసుకునే వారు కూడా ఉంటారు.

ఇలా మాంసాహారం అలవాటు చేసుకుని "నాకు భక్తి ఉంది" అంటే భగవంతుడు నమ్ముతాడా? వీరు సజ్జనులా, దుష్టులా? ఏ కులంలో పుట్టారు, ఎలాంటి సంస్కారంలో పెరిగారు అని ఒక్కసారి ఆలోచిస్తే అలవాటు లేని ఇంట్లో పుట్టి కూడా అలవాటు చేసుకుంటున్నారు అంటే అది దుష్టులతో సహవాసం వల్లే అని అర్థమవుతుంది.

అలాగే ఒక మందు తీసుకునే స్నేహితుడు ఉండొచ్చు. అతడు ప్రతిరోజూ తాగుతూ ఉంటాడు. "పార్టీ" అని, "సరదా" అని చెప్పి ఒకరోజు మీకూ ఇస్తాడు. "ఈ రోజుకి ఒక్క చుక్క", "ఒక్క పెగ్గు తాగితే నష్టం ఏంటి?" అని చెప్తాడు. మానసిక బలహీనత ఉన్నవాళ్లు "ఒక్క సారే" అని అనుకుంటూ దానికి అలవాటు పడిపోతారు.

అలాగే జూదం కూడా మొదట "ఒక్కసారి చూద్దాం" అని ప్రారంభమవుతుంది. కోడి పందాలు, బెట్టింగులు చూస్తూ చూస్తూ చివరికి "మనమూ ఒక పందెం కాస్తే బాగుంటుంది" అనే స్థితికి చేరుకుంటారు. అలాగే క్రికెట్ బెట్టింగ్స్ కూడా చాలామంది జీవితాన్ని నాశనం చేస్తున్నాయి. నాకు తెలిసి ఇక్కడే ఇద్దరు ముగ్గురు క్రికెట్ బెట్టింగ్స్ వల్ల ఆత్మహత్య చేసుకున్న వాళ్లు ఉన్నారు.

అంటే భాగవతంలో చెప్పబడిన ఈ పంచ మహాపాపాలు ఏవైతే ఉన్నాయో, అవి అలవాటు చేసుకున్న వాళ్లు దిగజారుతారే కానీ పురోగతి

సాధించలేరు. కాబట్టి ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న మీరు అలాంటి అలవాట్లు ఉన్న దుష్టులతో సాంగత్యం చేయకూడదు అని మహాత్ములు చెప్తూ ఉంటారు. ఎందుకంటే దుష్టులతో సాంగత్యం వల్ల మంచివాళ్లు కూడా చెడ్డ వాళ్లుగా మారిపోతారు.

వీరికి విషయ వికారాలు ఎక్కువగా ఉంటాయి, అంటే విషయాసక్తి పెరిగిపోతుంది. ఎప్పుడైతే విషయాసక్తి పెరిగిందో, వాళ్ల ఆధ్యాత్మిక దృష్టి తగ్గి ప్రపంచం వైపే ఆకర్షణ పెరుగుతుంది. ఆ ఆకర్షణ వల్ల "ఒక్క సారే", "ఇంకో సారి మాత్రమే" అని అనుకుంటూ మెల్లగా దిగజారిపోవడం మొదలవుతుంది.

అందుకే ఇది జారుడు మెట్ల మీద ప్రయాణం లాంటిది అని నేను చెప్పడం జరిగింది. ఎందుకంటే ఒక మెట్టుపై జారిపోయామంటే కిందకే పడిపోతాం. కాబట్టి ప్రతి అడుగును జాగ్రత్తగా వేయాలి. మీ చుట్టూ తాగుబోతులు ఉన్నా, జూదగాళ్లు ఉన్నా, హింస చేసే వాళ్లు ఉన్నా మీరు మార్పు చెందకుండా నిలబడగలిగితే మీరు చాలా గొప్ప వాళ్ళే. ఎందుకంటే మీకు ఎదురయ్యే ప్రతి పరిస్థితి కూడా భగవంతుడు పెట్టిన పరీక్షలాంటిదే.

"నేను బలహీనుడినా? బలవంతుడినా?" అనే విషయం ఇక్కడే తెలుస్తుంది. శరీర పరంగా బలంగా ఉండొచ్చు. కానీ మానసిక బలహీనత ఉన్నవాళ్లే ఇలాంటి చెడ్డ అలవాట్లకు బానిసలు అవుతారు. ఎప్పుడైతే మానసిక బలహీనత పెరిగిందో, "ఒక్కసారి" అని అనుకుంటూ దానికి అలవాటు పడిపోతారు. కొంతమంది కష్టాలను తట్టుకోలేక, ఒకప్పుడు త్రాగుడు మానేసి ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చినా, మళ్లీ పరిస్థితులకు భయపడి త్రాగుబోతులుగా మారిపోతున్నారు.

నాకు తెలిసిన ఒక మాస్టర్ చాలా గొప్ప వ్యక్తి. కానీ ఈరోజు ఆయనకు వచ్చిన సమస్యలను తట్టుకోలేక మళ్ళీ మాంసం తింటూ, మళ్ళీ

మందు త్రాగుతూ, సాధారణ వ్యక్తికంటే కూడా హీనమైన స్థితికి దిగజారి పోయాడు. వారు "ఒకప్పుడు మేము ధ్యానం చేసే వారం" అని చెప్తూ ఉంటారు. కానీ అలా చెప్పడం మీకు కూడా అవమానంగా అనిపిస్తుంది. ఎందుకంటే ధ్యానం అనేది ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లడానికే గానీ, సమస్యలకు భయపడి దిగజారి పోవడానికి కాదు

ఎందుకు ఇలా జరుగుతోంది అంటే  ఇది మానసిక బలహీనత వల్లగానీ, చుట్టూ ఉన్న దుష్టుల సాంగత్యం వల్ల గానీ జరుగుతోంది. ఈ దుష్టులు ఎప్పుడూ ప్రపంచ విషయాల గురించే ఆలోచిస్తూ ఉంటారు. వారికి విషయాసక్తి ఎక్కువగా ఉంటుంది, విషయ వికారాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. "ఒక్కసారి పేకాట ఆడితే తప్పేంటి?", "ఒక్కసారి జూదం ఆడితే తప్పేంటి?", "ఒక్కసారి మందు త్రాగితే తప్పేంటి?", "ఆ మాంసం తింటే తప్పేంటి?" అని మొదలుపెడతారు.

ఈ "ఒక్కసారి" అనే బలహీనతే తర్వాత అలవాటుగా మారిపోతుంది. ఒకసారి రుచి చూసాక, మళ్లీ మళ్లీ అదే గుర్తుకు వస్తుంది. నోరూరించే ఆ రుచికి మనసు బానిస అయిపోతుంది. "ఒక్కసారి కోడిగుడ్డు తింటే తప్పులేదు", "ఒక్కసారి వెల్లుల్లి తింటే తప్పులేదు" అని కూడా చాలామంది అనుకుంటారు. కానీ పత్రీజీ ఎందుకు వెల్లుల్లి తినకూడదు అని చెప్పే వారంటే  అది మాంసాహారం తినాలనే ఆసక్తిని పెంచుతుందని చెప్పేవారు. వెల్లుల్లి తినడం వల్ల మాంసాహారం మీద ఆసక్తి పెరుగుతుందని ఆయన చెప్పేవారు. అందుకే వెల్లుల్లి మానేస్తేనే మాంసాహారం మీద ఆసక్తి తగ్గుతుంది అని చెప్పేవారు.

చిన్న మొక్కగా ఉన్నప్పుడే ఆ మొక్కను వేరుతో సహా పీకేయగలం. కానీ అది పెద్ద మానుగా మారిన తర్వాత వేరుతో సహా పీకడం చాలా కష్టం. అలాగే చిన్న చిన్న అలవాట్లను అంటే వెల్లుల్లి తినడం, మష్రూమ్స్ తినడం

వంటి అలవాట్లను  మొదట్లోనే మానుకుంటే, తర్వాత పెద్ద అలవాటైన మాంసాహారం వంటి వాటిని కూడా సులభంగా విడిచిపెట్టగలరు. గురువులు శిష్యుడికి సాధన, జ్ఞానం చెప్పి వదిలేయరు. ఎలా జీవించాలి? ఎంత జాగ్రత్తగా ఆహారం, వ్యవహారం ఉండాలి? అనే విషయాలను కూడా బోధించారు.

ఎందుకంటే ఆహారం వల్లే మనసు ఏర్పడుతుంది అని మీరు ఎన్నో సార్లు నేర్చుకున్నారు. ఏ ఆహారం తీసుకుంటారో, అలాంటి ఆలోచనలు, అలాంటి మనస్తత్వమే పెరుగుతుంది అని గురువులు చెప్తూ ఉంటారు. అందుకే ఆహారాన్ని చాలా జాగ్రత్తగా తీసుకోవాలి.

మనసును ఎప్పటికప్పుడు శుద్ధి చేసుకోవడం చాలా అవసరం. ఇలాంటి పదార్థాలు తినకపోవడం వల్ల మనసు సాత్వికంగా ఉంటుంది, సాత్వికమే సత్యానికి దగ్గర చేస్తుంది కాబట్టి సాత్విక ఆహారాన్నే తీసుకోవాలి.

పూర్వం రోజుల్లో కూడా పూజలు చేసిన రోజున సాత్వికమైన భోజనమే చేసేవారు. ఆ రోజు వెల్లుల్లి కానీ, ఉల్లి కానీ వాడకుండా భోజనం తయారు చేసేవారు. ఎందుకంటే ఆ రోజున భగవంతుడిపై దృష్టి పెట్టాలి కాబట్టి ఇలాంటి పదార్థాలు తినకూడదు అనే నియమాన్ని మన పెద్దలు పెట్టారు. అంటే అప్పట్లో భగవంతుడిపై మనసు నిలిపే విధంగా ఆహార నియమాలను మన పెద్దలు ఏర్పరచారు. కానీ  ధ్యాన మార్గంలోకి వచ్చిన తర్వాత ఏమి తెలుసుకున్నారు అంటే  భగవంతుడు ఎక్కడో దూరంగా లేడు మీ శరీరంలోనే ఆత్మ రూపంగా ఉన్నాడు అని మొదట తెలుసుకుంటారు.

ఆ తర్వాత ఈ జ్ఞానం పెరుగుతూ, సాధన ద్వారా "నేనే భగవంతుడిని", "అహం బ్రహ్మాస్మి" స్థితికి చేరుకుంటారు. బ్రహ్మము అంటే దైవమే. మరి దైవంగా జీవించాలి అంటే ఈ శరీరం, ఈ మనసు మీ ఎదుగుదలకు అడ్డుగా మారకుండా జాగ్రత్తపడాలి. వాటిని సరిగ్గా

ఉపయోగించుకోవాలి. శరీరాన్ని ఉపయోగించి సాధన చేయాలి. మనసును ఉపయోగించి సత్సంకల్పాలను పెంచుకోవాలి.

"సత్సంకల్పం" అంటే "సత్" అంటే భగవంతుడు. "సంకల్పం" అంటే ప్రయత్నంతో సాధించేది. కృషి లేకుండా కావాలని అనుకోవడం కోరిక. కానీ కృషితో సాధించేది సంకల్పం. కాబట్టి మీలో సత్సంకల్పాలే ఉండాలి. ఇప్పుడు మీ అందరికీ ఉన్న సత్సంకల్పం. అంటే ఆత్మ దర్శనం పొందాలి అని వుంటుంది. మరి ఆత్మ దర్శనం ఎలా అవుతుంది? జ్ఞానం పెరిగినప్పుడు అవుతుంది.

మరి జ్ఞానం ఎలా పెరుగుతుంది? కర్మలు పూర్తిగా దగ్ధమైనప్పుడు, "నేను ఆత్మను" అనే అనుభూతి పెరుగుతూ ఉంటుంది అని తెలుసుకుంటూ కర్మలను దగ్ధం చేసుకోవడానికే ఈ జ్ఞానాన్ని పెంచుకుంటారు, సాధన చేసి శక్తిని పెంచుకుంటారు. ఇలాంటి మార్గంలో ఉన్నప్పుడు మీరు సజ్జనులతో కలిసి ఉండాలి. కానీ ఈ పంచ మహాపాపాలకు అలవాటు పడిన దుర్జనులతో ఎప్పుడూ కలిసి ఉండకూడదు. తప్పనిసరిగా మాట్లాడాల్సి వస్తే మాట్లాడండి, కానీ వాళ్లతో స్నేహం మాత్రం చేయకూడదు.

ఎందుకంటే ఈ విషయ వికారాలు చాలా బలమైనవి. ఈ పంచ మహాపాపాలు, విషయ భోగాల మీద ఆసక్తిని పెంచుతాయి. అలాంటి ఆసక్తి ఉన్నప్పుడు ఎంత సాధన చేసినా, అవి మళ్ళీ ప్రపంచం వైపే లాగుతాయి. చూడండి, కుండడు పాలల్లో ఒక విషపు చుక్క పడితే మొత్తం పాలు విషమైపోతాయి. అలాగే మీలో ఎన్ని మంచి గుణాలు ఉన్నా, ఎన్ని జ్ఞాన విషయాలు తెలుసుకున్నా, సత్య మార్గంలో పయనిస్తున్నా ఇలాంటి దుర్జనుల సహవాసం వల్ల సర్వనాశనం అయిపోతారు.

మీరు గమనించండి, కర్ణుడు ఎంతో గొప్పవాడు. అతనిలో ఎన్నో

మంచి గుణాలు ఉన్నాయి. ఎంత త్యాగ బుద్ధితో దానధర్మాలు చేశాడు! కానీ అంత మంచి గుణాలు ఉన్న కర్ణుడు కూడా దుర్జనుల సహవాసం వల్ల దుర్మార్గుడిగా మారిపోయాడు. అభిమన్యుని చంపేటప్పుడు అది తప్పు అని తెలిసినా, దుర్జనులతో కలిసి ఉండడం వల్ల సామూహికంగా చేసిన ఆ అధర్మంలో కర్ణుడు కూడా భాగస్వామి అయ్యాడు.

అలాగే సజ్జనుల సాంగత్యం వల్ల రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా మారాడు. నారదుడి సహవాసం వల్ల దారిదోపిడి చేసే వేటగాడు కూడా సజ్జనుడిగా మారిపోయాడు. అందుకే దుష్టులతో సహవాసం మనల్ని ప్రపంచం వైపుకు లాగుతుంది. సజ్జనులతో సహవాసం మనల్ని పరమాత్మ వైపుకు తీసుకువెళ్తుంది. మహాత్ములు దీనిని ఎంతో చక్కగా వివరించారు. ఒక నల్లటి పొగకు తెల్లటి గోడను కూడా నలుపు చేసే శక్తి ఉంటుంది. పొయ్యి మండుతున్నప్పుడు వచ్చే పొగ గోడను మెల్లగా నల్లగా మార్చేస్తుంది.

అలాగే ఎంతో సాధన చేసినా, ఎంతో జ్ఞానం సంపాదించినా, గురువుల దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నా దుర్జనులు మీ పక్కన ఉంటే ఆ నల్లటి పొగలాగే మీ జీవితాన్ని కూడా ప్రభావితం చేస్తారు. అందుకే దుష్టులతో ఉన్న సాంగత్యాన్ని విడిచిపెట్టి, సజ్జనులతో సాంగత్యం చేస్తూ, సాధనను మరింత పెంచుకుంటూ, జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఉంటే ఎంతో గొప్ప వాళ్లమయ్యే అవకాశం ఉంటుంది.

అందుకే సాధన మార్గంలో ఉన్నవారికి ఎప్పుడూ “సజ్జన సాంగత్యం, సజ్జన సాంగత్యం” అని చెప్తూ ఉంటారు. ఇక్కడ రెండు విషయాలు ఉన్నాయి సజ్జనులు మరియు సత్పురుషులు.

సత్పురుషులు అంటే సత్యాన్ని దర్శించినవారు. అలాంటి సత్పురుషులతో సాంగత్యం చేస్తే సత్యం గురించి స్పష్టమైన అవగాహన

కలుగుతుంది, మీకు సత్యంపై ఆసక్తి పెరుగుతుంది. ఆ ఆసక్తి వల్ల సత్య మార్గంలో నిలబడగలుగుతారు.

బుద్ధుడు, శంకరాచార్యులు, పత్రీ గారు వంటి మహానుభావులు సత్పురుషులు. వారి అనుభవాలు, వారు చెప్పిన జ్ఞానం ఈరోజు కూడా పుస్తకాల రూపంలో మనకు అందుబాటులో ఉన్నాయి. శంకరాచార్యుల "ఆత్మ బోధ" చదివితే ఎంత గొప్ప జ్ఞానం ఉందో అర్థమవుతుంది. అది మనల్ని ఆత్మజ్ఞాన మార్గంలో ముందుకు నడిపిస్తుంది.

ఆ పుస్తకం "ఆత్మ బోధ" చదువుతుంటేనే మనకు ఆత్మానుభూతి కలుగుతుంది. ఎందుకంటే ఆత్మను దర్శించి, అనుభవించి వ్రాసినవాళ్ళు వారు. అందుకే సత్పురుషులు అంటే సత్యాన్ని దర్శించిన వాళ్ళు అని అంటారు.

సజ్జనులు అంటే భగవంతుని కోసమే పరితపిస్తూ, ఆయన కోసమే సాధన చేస్తున్న వారు. దుర్జనులు అంటే పంచ మహాపాపాలకు బానిసలైన వారు. ఏ పాపం లేకపోయినా అబద్ధం మాత్రం చాలామంది జీవితాల్లో ఉంటుంది. కానీ సత్య మార్గంలో నడిచే వారిలో అది కూడా ఉండకూడదు.

ఈ లోకంలో ఆధ్యాత్మికత లోపించడం వల్లే ప్రజల హృదయాలు అలజడితో ఉంటున్నాయి అని వివేకానందుడు చెప్పేవాడు. ప్రతి మనిషి జీవితంలో అశాంతి ఎందుకు ఉంది? ఎందుకంటే తానెవరో తనకు తెలియదు. "తానే భగవంతుడు" అని తెలుసుకోలేనప్పుడు అశాంతి తప్పదు.

మరి భగవంతులైన మీరు ఇలా అశాంతితో జీవించడానికి కారణం మనసే. భగవంతుడిని తెలుసుకునే అర్హత కలిగి మానవ జన్మ తీసుకుని కూడా, సరైన గురువు దొరకక, సరైన జ్ఞానం తెలియక అశాంతితో, దుఃఖంతో జీవిస్తున్నారు. ఎప్పుడైతే జీవితంలో సద్గురు ప్రవేశిస్తాడో, అప్పుడు తెలుస్తుంది "ఈ శరీరపు తొడుగులు వేసుకున్నావు కానీ నువ్వు భగవంతుడివే" అని.

మీ స్థితి మట్టిలో ఉన్న వజ్రంలాంటిది. ఆ వజ్రాన్ని సానబెడితే ఎంత విలువ వస్తుందో, అలాగే మీరు కూడా మనసు అనే మురికిలో ఉండి, ఈ ప్రపంచమే శాశ్వతం అని భావిస్తూ జీవిస్తున్నారు. "నా చుట్టూ ఉన్న బంధువులే శాశ్వతం, వారు నా కోసమే ఉన్నారు" అనే తప్పుడు అభిప్రాయంతో, వారు చెప్పిన మాటలు వింటూ, పరిస్థితులకు బానిసై "నేనే భగవంతుడిని" అనే సత్యాన్ని తెలుసుకోలేకపోతున్నారు.

కానీ ఎప్పుడైతే ఒక సత్పురుషుడి సాంగత్యంలోకి వస్తారో, అప్పుడు సత్యాన్ని తెలుసుకుంటారు. ప్రాపంచిక భ్రాంతి తగ్గి ఆధ్యాత్మిక దృష్టి పెరుగుతుంది. ఇప్పుడు మీ అందరి దృష్టి "ఆత్మను తెలుసుకోవాలి, నేను ఆత్మను" అన్న సత్యాన్ని అనుభవించాలి.

నిరంతర తపనతో ఆ మార్గంలో ప్రయాణం చేస్తున్నప్పుడు, ప్రాపంచిక జీవితంలో ఉన్నవాళ్లు ఎన్నో సలహాలు ఇస్తూ ఉంటారు. కానీ వారి మాటలను పట్టించుకోకుండా, "వాళ్లందరి కంటే నాకు ఆలోచించే శక్తి ఎక్కువ" అని ఎప్పుడైతే నమ్ముతారో, అప్పుడే మీ జీవితాన్ని దుఃఖమయం చేసుకోరు.

ఈ భూమిమీద మానవ జన్మ తీసుకున్న ప్రతి ఒక్కరికీ మోక్షం పొందే అర్హత ఉంది. అందుకే మహాపురుషులు మీ జీవితంలోకి వచ్చినప్పుడు మీకు నిస్పృహ కలగదు. ఎందుకంటే వారు "నువ్వు పనికి రావు" అని ఎప్పుడూ చెప్పరు. "ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యమే" అని ధైర్యం చెప్తారు.

ఇప్పుడు మీలో చాలామంది అనారోగ్యం, బాధలు, కష్టాలు తట్టుకోలేక సాధనలోకి వచ్చారు. అంటే కాలానుగుణంగా ఏదో ఒక కారణం ధ్యానంలోకి తీసుకువస్తుంది. ధ్యానంలోకి వచ్చిన తర్వాత, సత్పురుషుల వల్ల భగవంతుణ్ణి తెలుసుకుంటారు.

ఇంతకు ముందు విగ్రహాల్లో భగవంతుణ్ణి చూసిన మీకు జీవితంలో

తృప్తి లేదు, ఎన్ని పూజలు చేసినా అంతరంగ శాంతి లేదు. కానీ అసలైన భగవంతుడు ఈ శరీరంలో ఆత్మగా ఉన్నాడు, ఆయన్నే దర్శించాలి, ఆయన్నే చేరుకోవాలి అని ఒక సత్పురుషుడు మీ జీవితంలోకి వచ్చి చెప్పినప్పుడు “నిజమే కదా” అని అర్థం చేసుకున్న వాళ్లంతా ఈ సాధన మార్గంలోకి వచ్చారు.

అందుకే సజ్జనులతో, సత్పురుషులతో సాంగత్యం ఉన్నప్పుడు జీవితం ఎప్పుడూ ఆనందమయంగా ఉంటుంది. అదే దుష్టులతో సాంగత్యం ఎప్పుడూ దుఃఖాన్నే ఇస్తుంది. ప్రపంచం నుంచి ప్రక్కకు తప్పుకుని సత్య మార్గంలో నడవాలని ప్రయత్నిస్తున్న మిమ్మల్ని మళ్లీ ప్రపంచం వైపుకు లాగడానికి ఇలాంటి వారు ప్రతి క్షణం మీ చుట్టూనే ఉంటారు.

అందుకే మహాత్ములు చెప్తారు “దుష్టులతో సాంగత్యం నీకు తగదు. సజ్జనులతో సాంగత్యం చేస్తే నువ్వు సత్య మార్గంలో నిలబడతావు, సత్యానికి దగ్గరవుతావు, మోక్షం పొందే అర్హతను సంపాదించుకోగలవు” అని. అందుకే ఎవరితో ఉండాలి? ఎవరిని వదులుకోవాలి? ఎవరిని పట్టుకోవాలి? అనే విషయాలను మీరు తప్పక తెలుసుకోవాలి.

పురాణాలలో వ్యాస భగవానుడు ఎన్నో కథల ద్వారా ఇదే విషయాన్ని బోధించాడు. దుష్టులతో సాంగత్యం చేసిన వారు ఎలా పతనమయ్యారో, సజ్జనులతో సాంగత్యం చేసిన వారు ఎలా మహనీయులయ్యారో చూపించాడు. కర్ణుడు దుష్టులతో సహవాసం వల్ల దిగజారిన ఉదాహరణ. రత్నాకరుడు వాల్మీకిగా మారడం సజ్జన సాంగత్యం వల్ల వచ్చిన మార్పు.

అందుకే ఈ మార్గంలో ఉన్న మీరు ఎవరితో సాంగత్యం చేస్తే మోక్షానికి దగ్గరవుతారో, ఎవరితో సాంగత్యం చేస్తే మోక్షమార్గం నుంచి దూరమవుతారో స్పష్టంగా తెలుసుకోవాలి కాబట్టి ఇంకా ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి.

పత్రిగారు ఆహారం గురించి చెప్పారు, వ్యవహారం గురించి చెప్పారు, సత్య మార్గంలో నడవడానికి ఏది మంచిదో బోధించారు. కాబట్టి మీరు ఆ మంచిని పాటిస్తూ, అదే మంచిని బోధించాలి.

మీరు బోధించినది విత్తనం లాంటిది. మీరు మంచిని బోధిస్తే, ఆ విత్తనం మహావృక్షంలా ఎదుగుతుంది. మీరు విశ్వానికి ఏది ఇస్తారో అదే తిరిగి మీ దగ్గరకు వస్తుంది, చెడును బోధిస్తే చెడ్డ వాడిగా మిగిలిపోతారు. మంచిని బోధిస్తే మంచివాడిగా చరిత్రలో నిలిచిపోతారు.

గొప్పవారందరూ ఎన్నో కష్టాలు పడి పైకి వచ్చారు, ఎవ్వరూ సులభంగా ఎదగలేదు. మీరు చిన్న చిన్న కష్టాలకు దిగజారిపోతే, సహనం, ఓర్పు అనే గుణాలు మీలో ఎలా పెరుగుతాయి? సహనం, ఓర్పు మానవుడికి ఉన్న గొప్ప గుణాలు. అవి ఉన్నప్పుడే పురోగమనం ఉంటుంది అని ధర్మశాస్త్రాలు చెప్తున్నాయి.

అందుకే సాధకుడికి సహనం, ఓర్పు రెండూ తప్పనిసరి. శారీరక కష్టాలు వచ్చినప్పుడు ఓర్పు చూపించాలి. మానసిక కష్టాలు వచ్చినప్పుడు సహనం చూపించాలి. సజ్జనులు, సత్పురుషులు మనకు ఇదే బోధిస్తున్నారు కాబట్టి దుష్టులతో సాంగత్యాన్ని విడిచిపెట్టి, సజ్జనులతో, సత్పురుషులతో సాంగత్యాన్ని పెంచుకోవాలి. అలా ఉన్నప్పుడే మీరు జారుడు మెట్లైనా జాగ్రత్తగా ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగగలుగుతారు.

# “మార్పు లేనిదే సత్యం”

సత్యం ఎంతో గొప్పది, సత్యము అంటే భగవంతుడు. భగవంతుడు ఎంతో గొప్పవాడు అని అందరూ అంటారు. ఇది జగమెరిగిన సత్యం అయితే అంత గొప్పవాడిని తెలుసుకోవడానికి ఆసక్తి చూపించరు. సత్యం అంటే ఏమిటో కూడా తెలుసుకోకుండా చాలామంది జీవిస్తున్నారు. మానవుడు ప్రతి విషయంలో ఆసక్తి చూపిస్తాడు కానీ సత్యాన్ని తెలుసుకోవడానికి అంత ఆసక్తి చూపించడు.

ఈ కలియుగంలో మానవుడు డబ్బుకి ఇచ్చినంత ప్రాధాన్యం మరే విషయానికీ ఇవ్వటం లేదు. సత్యాన్ని కూడా అంటే భగవంతుడిని కూడా డబ్బు సంపాదించడానికే ఉపయోగిస్తున్నారు, కానీ నిజమైన ఆనందాన్ని సంపాదించడానికి ప్రయత్నించడం లేదు.

అసలు సత్యం అంటే ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకోవడం చాలా అవసరం. మీరు తెలిసిన విషయాలనే పదే పదే చర్చించుకుంటున్నారు. కానీ సత్యం అంటే ఏమిటి? సత్యాన్ని ఎలా తెలుసు కోవాలి? అని ఆలోచిస్తూ నేర్చుకోవడం ఆపకూడదు.

సత్యం అంటే ఎప్పటికీ మారనిది, మార్పు ఉంటే అది సత్యం కాదు. గురువులు ఒకే మాటలో సత్యాన్ని నిర్వచించారు అదేమిటంటే “మార్పు లేనిదే సత్యం.”

ఏదైనా మారుతూ ఉంటే అది సత్యం కాదు, ఈ విషయాన్ని మీరు చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోవాలి. మార్పు ఉన్నది సత్యం కాదని కూడా మీరు స్పష్టంగా అర్థం చేసుకోవాలి, ఈ అవగాహన మీలో గట్టిగా స్థిరపడాలి. ధ్యాన మార్గంలోకి వచ్చిన తర్వాత మీకు ఎన్నో సందేహాలు వస్తాయి. నాకు ఫోన్‌లు వస్తూ వుంటాయి. “మేము ధ్యానం చేస్తున్నాము పూజలు చేయాలా? చేయకూడదా? ఇంట్లో వాళ్ళ నుంచి వ్యతిరేకత వస్తోంది, ఏం చేయాలి? అని అడుగుతారు.

గురువు స్పష్టంగా చెప్పారు "విగ్రహారాధన కాదు ఆత్మారాధనే గొప్పది. "మీరు చిన్న పిల్లలుగా లేరు, మీరు పెద్దవారు, మీ నిర్ణయాలు మీరు తీసుకోవాలి, మీ వంట మీరు వండుకుంటున్నారు, మీకు ఇష్టమైన కూరను మీరు చేసుకుంటున్నారు. కానీ పూజ దగ్గరకు వచ్చేటప్పటికి,"పూజ చేయాలా? చేయకూడదా?" అనే సందేహం మీకు వస్తోంది. గురువు స్పష్టంగా చెప్పారు, "విగ్రహారాధన కంటే ఆత్మారాధనే గొప్పది అని. అయితే ఈ ప్రశ్న మీలో ఎందుకు వస్తోంది?అంటే ఇంకా మీలో సత్యంపై పూర్తి అవగాహన రాలేదని అర్థం. మీరు ఒక విషయం గట్టిగా గుర్తుంచుకోవాలి మార్పు చెందనిదే సత్యం. అదే భగవంతుడు.

ఈ అవగాహన మీలో బలంగా స్థిరపడితే, మీ సందేహాలు తొలగి పోతాయి. మీరు ఒక విగ్రహాన్ని చూసినప్పుడు, అది ఒకప్పుడు సాధారణ రాయి మాత్రమే. శిల్పి ఆ రాయిని చెక్కి, ఒక శిల్పంగా మలచి, దాన్ని విగ్రహంగా మీ ముందు ప్రతిష్టించాడు. మీరు దానిని దేవుడిగా భావించి పూజించారు, ప్రాణ ప్రతిష్ట అయిందని నమ్మారు. కానీ అదే విగ్రహం కొంతకాలం తర్వాత దెబ్బతిన్నా లేదా పాడై పోయినా మీరు దానిని ప్రక్కన పెట్టేస్తారు. అప్పుడు ఒక ప్రశ్న మీకు మీరు వేసుకోవాలి. అది నిజంగా దేవుడే అయితే,ఎందుకు దాన్ని ప్రక్కన పెట్టారు? కావలసినప్పుడు దేవుడిగా భావించి, అక్కర్లేనప్పుడు ప్రక్కన పెట్టేస్తే, అందులో మార్పు ఉందా? లేదా? మార్పు ఉంటే, అది సత్యం కాదు, అంటే భగవంతుడు కాదు.

ఈ విషయాన్ని మీరు స్పష్టంగా అర్థం చేసుకోవాలి. విగ్రహం ఒకప్పుడు రాయిగా ఉంది, తర్వాత శిల్పి యొక్క చాతుర్యంతో శిల్పంగా, విగ్రహంగా మారింది అంటే మార్పు చెందింది. కానీ సత్యం ఎప్పటికీ మారదు. ఆ సత్యం మీ శరీరంలో ఉంది, అది విశ్వమంతా వ్యాపించి ఉంది. జగాలు మారినా, యుగాలు మారినామార్పు చెందనిదే సత్యం. కాబట్టి విగ్రహం సత్యం కాదు అనే అవగాహన మీరు పొందాలి. మీరు ఒకప్పుడు విగ్రహాన్ని దేవుడిగా భావించి పూజించారు. అది మీ భావం మాత్రమే! కానీ ఇప్పుడు మీరు నిజమైన

దేవుడు ఎవరో తెలుసుకున్నారు.

అందుకే ఆత్మారాధనే గొప్పది. మీరు సాధారణంగా లక్ష కంటే కోటి గొప్పదని అంటారు. అలాగే, విగ్రహం కంటే ఆత్మ గొప్పది. ఇది తెలుసుకున్న తర్వాత కూడా “పూజ చేయాలా? ధ్యానం చేయాలా?” అని అడగడం అజ్ఞానం. ఇంకా ఇటువంటి సందేహాలు ఎందుకు వస్తున్నాయి అంటే తెలిసిన విషయాన్ని ఆచరణలో పెట్టడం లేదు. లేదా ఇంకా ఇతరుల ప్రభావంలో ఉన్నారు, లేదా విగ్రహం మరియు ఆత్మ మధ్య తేడాను పూర్తిగా గ్రహించలేదు అని అర్థం.

మీరు ఒక విషయం గుర్తుంచుకోవాలి విగ్రహాన్ని మీరు ఏర్పాటు చేసుకుంటారు కానీ ఆత్మ అంటే ఆ భగవంతుడే మీలో ఉన్నాడు. ఇదే ఈ రెండిటి మధ్య ఉన్న గొప్ప తేడా. మీ చదువు మీరు చదువుకుంటారు, మీ ఆహారం మీరు తీసుకుంటారు, మీ జీవితం మీరు నడిపిస్తారు. అయితే పూజ విషయంలో మాత్రమే ఎందుకు సందేహం వస్తుంది? ఇక్కడే మీ అవగాహనలోని లోపం బయటపడుతుంది.

సత్యం మీద స్పష్టత లేకపోవడం వల్లే ఈ సందేహాలు వస్తాయి. మీరు ఒక విషయం అర్థం చేసుకోవాలి, మార్పు చెందేది సత్యం కాదు, సత్యం ఎప్పటికీ మారదు. సత్యం శాశ్వతం, అదే భగవంతుడు. ఆ భగవంతుడు మీ శరీరంలోనే ఉన్నాడు. ఈ సత్యాన్ని గురువులు, మహాత్ములు కూడా బోధించారు. ఉపనిషత్తుల ద్వారా కూడా ఈ జ్ఞానం మీరు తెలుసుకోవచ్చు.

కానీ ఇంకా మీలో సందేహాలు వస్తున్నాయంటే, మీ అవగాహన ఇంకా పూర్తిగా స్థిరపడలేదని అర్థం. అదే రమణ భగవాన్ అంటాడు సత్యము అంటే మార్పు చెందనిది, మారడం అంటూ జరిగితే అది సత్యం కానే కాదు, దైవం కానే కాదు అని ఖచ్చితంగా చెప్పారు.

మీరు ఒకప్పుడు తెలియక పూజలు, ఆరాధనలు చేశారు. అది మీ అజ్ఞానం వల్ల జరిగింది, కానీ ఇప్పుడు మీరు ధ్యానం గురించి తెలుసుకున్నారు.

ఇప్పుడు మీకు ఒక స్పష్టమైన అవగాహన రావాలి. మార్పు చెందనిది ఆత్మ, అదే నిజమైన భగవంతుడు, ఆ భగవంతుడు ఎప్పటికీ మారడు. ఈ సత్యాన్ని మీరు లోతుగా అర్థం చేసుకున్నప్పుడు, మీ ధ్యానాన్ని మించినది మరొకటి లేదని మీకు స్పష్టమవుతుంది.

**సత్సంగం:** ఆత్మే భగవంతుడు అనే అవగాహన మీకు ఎప్పుడు కలుగుతుంది అంటే సత్సంగం చేసినప్పుడు కలుగుతుంది. సత్సంగం అంటే "సత్" అంటే సత్యం, ఆంటే ఆత్మ, "సంగం" అంటే కలయిక అంటే సత్యంతో ఆంటే ఆత్మతో కలిసిపోవడం, అదే సత్సంగం.

మీరు ఎప్పుడు ఆత్మతో మమేకమవుతారు? ధ్యానంలోనే మమేకమవుతారు. అందుకే, ధ్యానంలో మీరు ఆత్మతో ఏకమై ఉన్నప్పుడు, అదే నిజమైన సత్సంగం.

మీరు మీ జీవితంలో ధ్యానం చేయక ముందు ఎలా ఉన్నారు? ధ్యానం చేసిన తర్వాత ఎలా ఉన్నారు? ఈ తేడాను మీరు గమనించాలి. ధ్యానం చేయక ముందు మీరు దుఃఖంలోనే వున్నారు. కానీ ధ్యాన మార్గంలోకి వచ్చిన తర్వాత, గురువు బోధ ద్వారా మీ దుఃఖానికి కారణం  మీ మనసే అని అర్థమైంది.

భక్తి మార్గంలో పూజలు చేసినప్పుడు కర్మ సిద్ధాంతం మీరు నేర్చుకోలేదు. మరి పూజలు చేసినా మీ దుఃఖం పోకపోతే "ఏదో నా కర్మ ఇలా తగలబడింది" అని అనుకున్నారు. కానీ ధ్యానం చేసిన తర్వాత జ్ఞానం పొందుతూ ఉన్నప్పుడు గురువు ద్వారా "నీ దుఃఖానికి కారణం నీ మనసే, బయట వారు ఎవరూ నీ దుఃఖానికి కారణం కాదు" అని తెలుసుకున్నాడు.

అలా మీ దుఃఖానికి కారణం  తెలుసుకున్న తర్వాత, ఆ దుఃఖాన్ని పోగొట్టుకునే మార్గం కూడా మీరు అన్వేషించారు. అంటే భక్తిలో శక్తి లేదు, భక్తిలో తృప్తి ఉంది. కానీ జ్ఞానాన్ని, శక్తిని పెంచలేదు. కానీ ఎప్పుడైతే అసలైన భగవంతుని పట్టుకున్నప్పుడు, మీరు శక్తి పొందారు, జ్ఞానం పెంచుకున్నారు,

అన్నీ అవగాహన చేసుకుంటున్నారు.

ఎంతసేపు ప్రాపంచిక కోరికల మీద, ప్రాపంచిక భోగాల మీద ఆసక్తి వుంటే సత్యాన్ని తెలుసుకునే అర్హత ఉండదు. వారు ఎప్పుడూ ఇతరులను పోల్చుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటారు. ప్రాపంచిక జీవితం ఎలా ఉంటుందంటే "వాడికి అది ఉంది, వీడికి ఇది ఉంది" అని ఇతరులతో పోల్చుకుంటూ, జీవితాన్ని ఇంకా ఇంకా దుఃఖంలోకి నెట్టుకుంటారు. ఇతరులతో పోల్చుకోవడం వల్ల మీ జీవితంలో ఎప్పుడూ తృప్తి ఉండదు.

సత్యాన్ని తెలుసుకున్న మానవుడు ఇతరులతో పోల్చుకోడు, జన్మ తీసుకునేముందు ఏమి నిర్ణయించుకున్నాడో అదే జీవితంలో జరుగుతుందని తెలుసుకుంటాడు. మీరు జీవితానికి ఏమి కావాలో అన్నీ ప్లాన్ చేసుకుని వచ్చారు. మీరు ఎంత ప్రయత్నించినా అవ్వకపోతే, అది మీ ప్రణాళికలో భాగం కాదు అని తెలుసుకోవాలి. అందుకే జ్ఞాని దేనికి దుఃఖపడడు. "ప్రాప్తంలో ఉన్నది పొమ్మన్నా పోదు, ప్రాప్తంలో లేనిది రమ్మన్నా రాదు" అని తెలుసు కుంటారు.

ప్రతి వారిలో సత్యం ఉంది. పువ్వులలో పరిమళం ఉన్నట్టే, ప్రతి జీవిలో సత్యం దాగి ఉంది. మీలో, నాలో, సృష్టిలో, అందరిలో, అన్ని జీవుల్లో సత్యం దాగి ఉంది. కానీ ఏ జీవికి లేని అర్హత ఒక్క మానవుడికే , సత్యాన్ని తెలుసుకునే అర్హత ఉంది.

ఈ విషయం తెలుసుకోవడానికి కూడా అర్హత కావాలి. ఒక మానవుడికి ఈ అర్హత ఉంది అని తెలుసుకునే అర్హత కూడా మీకు రావాలి. మీకు చిన్నప్పటి నుంచి "ఆత్మే దైవము" అని తెలియదు, మీ చుట్టూ ఉన్న ప్రపంచం నేర్పలేదు, తల్లిదండ్రులు కూడా నేర్పలేదు కానీ ఇప్పుడు కొంత వయస్సు వచ్చిన తర్వాత, గురువు మీ జీవితంలోకి వచ్చి ఈ సత్యాన్ని చెప్పినప్పుడు, "ఇది నిజమే కదా" అని ఒప్పుకుంటారు.

మరి ఈ అర్హత మీకు ఎలా వచ్చింది అంటే గత జన్మల్లో కానీ, ఈ

జన్మలో కానీ మీరు నిష్కామ కర్మలు కానీ, పుణ్య కర్మలు కానీ, యజ్ఞ కర్మలు కానీ చేస్తూ సత్ప్రవర్తన ఉన్నప్పుడు మాత్రమే ఈ అర్హత వస్తుంది. మహాత్ములు ఒకటే చెప్పారు, సత్యాన్ని తెలుసుకోవడం అంత సులభం కాదు, ఆసక్తి వల్లే సత్యం బోధపడుతుంది అని.

మరి సత్ప్రవర్తన ఎలా ఉండాలి అంటే, దానికి మహాత్ములు ఏడు పాయింట్లు చెప్పారు.

**1) తల్లిదండ్రుల సేవ:**

మీకు శరీరం ఇచ్చి, జన్మనిచ్చి, ఈ భూమి పైకి తీసుకొచ్చిన తల్లిదండ్రులను మీరు ఎప్పుడూ సేవ చేయాలి. అందుకే "మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ" అని చెప్పారు. తల్లిదండ్రుల వల్ల మీరు భూమి పైకి వచ్చారు, ఆచార్యుడి వల్ల మీరు జ్ఞానవంతులయ్యారు. కాబట్టి ఈ ముగ్గురిని మీరు దైవంగా చూడాలి అని శాస్త్రాలు చెప్తున్నాయి. ఇవి అన్నీ సత్ప్రవర్తనలో భాగాలు.

**2) సత్ శీలము:**

మీ శీలాన్ని ఎప్పుడూ సరిగా ఉంచుకోవాలి. పరాయి స్త్రీల మీద వ్యామోహం, పరాయి వారి ధనం మీద ఆశ, ఇతరుల వస్తువులపై ఆసక్తి ఇవి మీలో లేకపోతే, మీరు సత్ శీలంలో ఉన్నట్టే.

**3) సమత్వ బుద్ధి:**

అన్ని జీవుల పట్ల సమత్వ బుద్ధి ఉండాలి. ఈ సృష్టిలో చేప పిల్లకు ఎంత విలువ ఉందో, మానవుడికి కూడా అంతే విలువ ఉంది అని గురువుగారి వల్ల తెలుస్తుంది, అది తెలుసుకున్న తర్వాత, "వారు తక్కువ, వీరు గొప్ప" అనే భేదం లేకుండా, మీరు అన్ని జీవుల పట్ల సమత్వ భావంతో ఉంటారు.

మామూలుగా ప్రాపంచిక జీవితంలో అవన్నీ మీ కోసం సృష్టించ బడ్డాయి అని అపోహలో చాలా మంది వున్నారు. ఎప్పుడైతే ధ్యాన మార్గంలోకి వచ్చి ఒక సద్గురువును పొంది సత్యం తెలిశాక అప్పుడు మాంసాహారం

తినకూడదని  తెలుసుకుంటారు. ఏ జీవుల్ని కూడా మీరు తినడానికి సృష్టించలేదు, పరిణామ క్రమంలో అవి కొన్ని పాఠాలు నేర్చుకొని ఎదగడానికి మాత్రమే ఉన్నాయి అని గురువుగారు చెప్పినప్పుడు, మీకు అవగాహన వస్తుంది. అందుకే మీరు ఇన్ని విషయాలు తెలుసుకుంటారు. మీరు ఎలా ఉండాలి అంటే  అన్ని జీవుల పట్ల సమత్వ భావం కలిగి ఉండాలి.

**4) జీవితంలో ఎప్పుడూ కూడా మీరు ఎవరితోనూ పోల్చుకోకూడదు:**

ప్రాపంచిక విషయాల్లో అసలు పోల్చుకోకూడదు. “వాడికి ఇది ఉంది, నాకు ఉండాలి, వాడికి అది ఉంది, నాకు ఉండాలి” అని మీరు ఎప్పుడూ అనుకోకూడదు. ఎందుకు పోల్చుకోకూడదు అంటే, గురువుగారు మీకు చెప్పారు “మీ వాస్తవానికి మీరే సృష్టికర్త” అని.

మీ జీవితం ఎలా ఉండాలో మీరు ముందే నిర్ణయించుకుని ఈ భూమిపైకి వచ్చారు. ఇక్కడ మీరు ఇతరులతో పోల్చుకుంటే, మీకు మిగిలేది దుఃఖమే కానీ సంతోషం కాదు. ఈ భూమిపై ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక గొప్పతనం ఉంటుంది. అందరిలో ఉన్న గొప్పతనం మీకు రావాలని అనుకుంటే అది రాదు. మీలో ఉన్న గొప్పతనం ఏమిటో మీరు ధ్యానం ద్వారా తెలుసుకొని, ఆ మార్గంలో నడవాలి. మీరు నల్లగా పుట్టారని అనుకోండి, మరొకరు తెల్లగా ఉన్నారని అనుకోండి వారు తెల్లగా ఉన్నారని మీరు జీవితాంతం బాధపడినా, మీరు తెల్లగా అవరు. అలాగే మీ సహజత్వం ఏమిటో అంగీకరించి, దాన్ని అభినందిస్తూ, ధ్యానం ద్వారా సత్యానికి దగ్గరగా వెళ్లాలి. అలా ఉంటే జీవితంలో ఆనందం ఉంటుంది. కానీ పోల్చుకుంటే ఎప్పుడూ ఆనందం ఉండదు.

**5) మౌనం :**

మీరు వీలైనంతవరకు మౌనంగా ఉండాలి. మాట మనుషుల భాష; మౌనం మహాత్ముల భాష. అందుకే మహాత్ములు ఎక్కువగా మౌనంగా ఉంటారు.

**6) భగవంతుడు బాహ్యమైన ఆడంబరాలకు లొంగడు:**

భగవంతుడు బాహ్యమైన ఆడంబరాలకు లొంగడు. అయితే దేనికి

లొంగుతాడు అంటే  సత్యానికి, ధర్మానికి. మీరు సత్యాన్ని తెలుసుకోవాలి, ధర్మాన్ని ఆచరించాలి. మానవుడి కర్తవ్యం ఏమిటంటే ఈ భూమిపై జన్మించిన ప్రతి ఒక్కరూ సత్యం తెలుసుకోవాలి, ధర్మవంతమైన జీవితం జీవించాలి.

అందుకే సత్యం తెలుసుకోవలసిన విషయం, ధర్మం ఆచరించవలసిన విషయం. ధర్మాన్ని ఎప్పుడూ విడవకూడదు. మీరు "ధర్మాన్ని కాపాడితే, ఆ ధర్మమే మిమ్మల్ని దైవంలా కాపాడుతుంది". ఇది పెద్దలు చెప్పిన సత్యం.

**7) మీ జీవితంలో మీరు ఎవరినీ మోసగించకూడదు:**

మీ జీవితంలో మీరు ఎవరినీ మోసగించకూడదు ఎందుకు అంటే మానవులకు మీ మోసం తెలియక పోవచ్చు, కానీ భగవంతుడికి మీ మోసం తెలుస్తుంది. అప్పుడు మీరు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది.

మరొక విషయం  మీరు మోసగించకుండా ఉండడం మాత్రమే కాదు, మీరు కూడా మోసపోకూడదు. ఎందుకు అంటే, మీకు జ్ఞానం లేకపోతే మీరు మోసపోతారు. ఉదాహరణకు, గురువుగారు విగ్రహారాధన అవసరం లేదు అని చెప్పినప్పుడు, మీరు విచారణ చేసి "విగ్రహం కంటే ఆత్మ గొప్పది" అని తెలుసుకుని, ఎవరైనా "ఇది చేయకపోతే అరిష్టం వస్తుంది" అని చెప్పినా, మీరు నమ్మకూడదు.

జ్ఞానం ఉన్నప్పుడు మీరు అలాంటి మాటలను నమ్మరు. ఎందుకంటే "విగ్రహాన్ని మానవుడు తయారు చేశాడు, మానవుడిని భగవంతుడు తయారు చేశాడు కాబట్టి". ఈ సత్యాన్ని మీరు ఎప్పుడూ మరవకూడదు.

ఈ శరీరాన్ని భగవంతుడు తయారు చేసి, అందులో తన అంశ అయిన ఆత్మను ప్రవేశపెట్టి ఈ శరీరాన్ని నడిపిస్తున్నాడు. ఈ శరీరం భగవంతుడు తయారు చేసినదే అని మీరు ఎప్పుడూ మర్చిపోకుండా ఉంటే, ఎదుటివారు ఎంత మాయ మాటలు చెప్పినా, ఎంత మోసం చేసినా, "ఇది ఎందుకు వచ్చింది, అది ఎందుకు వచ్చింది" అని ఎన్ని ప్రశ్నలు వేసి మిమ్మల్ని మాయ చేసినా, మీరు వారి మాటలను నమ్మరు. చాలామంది మీరు ఒక

స్థాయికి ఎదగడం ప్రారంభించినప్పుడు, మిమ్మల్ని పడగొట్టడానికి మీ పక్కనే ఉంటారు. కానీ మీకు బుద్ధి, జ్ఞానం ఉన్నప్పుడు, ఎంత ప్రయత్నించినా మిమ్మల్ని పడగొట్టలేరు, మీరు స్థిరంగా నిలబడగలుగుతారు. అంతేకాకుండా, ఎదుటి వారికి సమాధానం చెప్పగలిగే జ్ఞానం కూడా మీలో వస్తుంది. ఒక్కటే గుర్తుంచుకోండి సత్యాన్ని నమ్మినవాడు, ధర్మాన్ని ఆచరించినవాడు ఎప్పుడూ చెడిపోడు, పాడైపోడు, ఎప్పుడూ అభివృద్ధి చెందుతాడు.

సత్యాన్ని నమ్మకుండా, నమ్మినట్టు నటించడం, ధర్మాన్ని ఆచరించ కుండా, ఆచరించినట్టు నటించడం ఈ నటన వల్ల కూడా మీరు మోసపోవచ్చు. అందుకే "మన వాళ్ళే" అని ఎవరినీ నమ్మకండి, మీ అనుభవంలోకి వచ్చేది మాత్రమే నిజమైన సత్యం. అదే బుద్ధుడు చెప్పిన సందేశం "నేను చెప్పానని కాదు, ఎవరో చెప్పారనే కాదు, మీరు స్వయంగా అనుభవించి తెలుసుకోవాలి." అందుకే పత్రి గారు చెప్పారు "అనుభవమే జ్ఞానం" అని. పంచదార తీయగా ఉంటుంది అని వందసార్లు చెప్పినా, మీరు స్వయంగా రుచి చూస్తేనే తెలుస్తుంది. అలాగే, మీరు స్వయంగా అనుభవించిన సత్యాన్ని ఎప్పుడూ వదలరు.

ఈ సత్యం మండే అగ్నికణంలాంటిది దాని దగ్గరకు వెళ్ళాలంటే ధైర్యం, జాగ్రత్త అవసరం. మీరు ప్రాపంచిక జీవితంలో ఎంత సరిగా ఉంటారో, ఆధ్యాత్మిక జీవితంలో అంత ఉన్నత స్థాయికి ఎదుగుతారు. పొలం సారవంతంగా ఉంటే మంచి పంట వస్తుంది. అలాగే మీ జీవితంలో ధర్మం, సత్ప్రవర్తన, సత్శీలం ఉంటే మీరు సత్యంగా జీవిస్తారు. చివరికి మీరు సత్యమే అవుతారు. ఒక మానవుడికి సత్యం, ధర్మం రెండు రెక్కలవంటివి. వాటితోనే అత్యున్నత స్థాయికి చేరతాడు. సత్యం, ధర్మమే మానవ జీవితాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయి.

ప్రతి ఒక్కరిలో ఆత్మ ఉంది అంటే భగవంతుడు ఉన్నాడు. కానీ సత్యాన్ని తెలుసుకునే అర్హత కొంతమందికే ఉంటుంది; ఆచరించే అర్హత ఇంకొంత మందికే ఉంటుంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఓర్చుకునేవాడే నిజంగా

భగవంతుని నమ్మినవాడు. అది గురువును నమ్మినవాడికే సాధ్యం. ఎందుకంటే సద్గురువు కర్మ సిద్ధాంతాన్ని నేర్పినప్పుడు, మీరు అర్థం చేసుకుంటారు భక్తి మీకు తృప్తిని ఇస్తుంది కానీ జ్ఞానాన్ని ఇవ్వదు. భక్తి వల్ల సద్గురువు మీ జీవితంలోకి వస్తాడు కానీ మీరు భక్తి వద్దనే ఆగిపోతే, జ్ఞానం వరకు వెళ్లకపోతే, మీకు సత్యం ఎప్పటికీ తెలియదు. మీ జీవితంలో మార్పు కూడా రాదు.

సత్యాన్ని పట్టుకున్నవాడే జీవితంలో పురుషోత్తముడు అవుతాడు, అంటే సత్యాన్ని తెలుసుకుని, ధర్మాన్ని ఆచరించి, గురువు చెప్పిన సాధనను చేసినవాడు కాబట్టి. మహాత్ములు అద్దంలో కనిపించే చందమామ నిజం కాదు, ప్రతిబింబం మాత్రమే. అలాగే, భగవంతుని ఎన్ని విగ్రహాల్లో చూపించినా, అవి బొమ్మలే కానీ భగవంతుడు కాదు. భగవంతుడు మీలో ఆత్మగా ఉన్నాడు, సర్వాంతర్యామిగా సృష్టి అంతా వ్యాపించి ఉన్నాడు.

ఈ సత్యాన్ని తెలుసుకుంటూ, ధర్మాన్ని ఆచరిస్తూ, సత్ప్రవర్తనతో జీవిస్తూ, గురువు చెప్పిన సాధనను ఆచరించే వాడే సత్యానుభూతిని పొంద గలడు, ఆత్మానుభూతిని పొందగలడు, ఆనందమయమైన జీవితం గడపగలడు.

అందుకే సత్యాన్ని అందరూ తెలుసుకోలేరు; తెలుసుకోవాలని కూడా అనిపించదు. మరి మీరు కూడా సత్యాన్ని తెలుసుకున్న తర్వాత, దాని కోసం ప్రాపంచిక జీవితాన్ని వదులుకోవాల్సిన అవసరం లేదు. మీరు మీ అవసరాలు, వ్యవహారాలు చూసుకుంటూ, మిగిలిన సమయాన్ని సత్యంలో జీవించడానికి, సత్యానుభూతి పొందడానికి, ధర్మవంతమైన జీవితం గడపడానికి ఉపయోగించాలి. ఇది అందరికీ లభించేది కాదు. ఏ జన్మలో ఏ పుణ్యం చేశారో, ఆ పుణ్య ఫలంతోనే కొందరు మాత్రమే సత్యాన్ని తెలుసుకోగలరు, ధర్మవంతమైన జీవితం గడపగలరు.

మొదట్లో కష్టాలు ఎదురైనా, చివరికి ఆనందకరమైన జీవితం గడుపుతారు. ఇలా ఈ సత్యం తెలుసుకుంటూ గురువుల ద్వారా ఇంకా ముందుకు నడవాలి.

# తేటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించక ముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు- రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు -రూ.90/-
23) ముఖ్యమైన సందేశాలు-1 -రూ.80/-
24) ముఖ్యమైన సందేశాలు-2 -రూ.90/-
25) కర్మ సిద్ధాంతం - రూ.80/-
26) ధ్యానమంటే ? - రూ.80/-
27) త్రివిధాలు - రూ.80/-
28) ఉత్తమ పురుషుడు - రూ.80/-
29) వశిష్ఠుల వారి సందేశాలు - రూ.70/-
30) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
31) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
32) జ్ఞాన జ్యోతి - రూ.70/-
33) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
34) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
35) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
36) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య - రూ.70/-
37) బుద్ధుని సందేశాలు - రూ.70/-
38) భూతదయే దైవత్వం - రూ.70/-
39) ఆత్మహంతకులంటే ఎవరు? - రూ.70/-
40) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
41) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
42) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
43) మానవునిలోని చెడు -రూ.70/-
44) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
45) చివటం అమ్మవారి సందేశాలు - రూ.70/-
46) మోక్షం అంటే? - రూ.70/-
47) కబీరు సందేశాలు-1 -రూ.70/-
48) మనసు-1 - రూ.70/-
49) మనసు-2 - రూ.70/-
50) కబీరు సందేశాలు-2 - రూ.60/-
51) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
52) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
53) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
54) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
55) అతీంద్రియ శక్తులు - రూ.60/-
56) ఆలోచించండి - రూ.60/-
57) నిర్వాణ మార్గం - రూ.60/-
58) ధ్యానులకు సూచనలు - రూ.60/-
59) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
60) మమకారం - రూ.60/-
61) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-1 - రూ.60/-
62) మాణిక్యేశ్వరి మాత సందేశాలు-2 - రూ.50/-
63) మాస్టర్‌గా ఎదగాలంటే? - రూ.50/-
64) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
65) సంకల్పమంటే? - రూ.50/-
66) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
67) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
68) మూడురకాల భవిష్యత్తులు - రూ.50/-
69) అరిహంత్ - రూ.50/-
70) బుద్ధి వికసించిన వారి ప్రవర్తన- రూ.50/-
71) భార్యభర్తలు గొడవ పడకూడదంటే - రూ.40/-
72) విదురుని సందేశాలు - రూ.40/-
73) మూడురకాల జీవితాలు - రూ.40/-
74) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
75) ఛాంపియన్ అవ్వాలంటే? - రూ.40/-
76) బ్రహ్మం అంటే? - రూ.40/-
77) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం- రూ.40/-
78) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం - రూ.40/-
79) మహాత్ముల సందేశాలు - రూ.40/-
80) సత్యం - రూ.40/-
81) చక్రాలు - రూ.40/-
82) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
83) భాగవత సన్నివేశాల అంతరార్థం - రూ.40/-
84) మౌన ధ్యానం - రూ.40/-
85) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? - రూ.20/-
86) శాకాహారమే మానవాహారం - రూ.15/-
87) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



మీరు జ్ఞానపరంగా ఎదగాలంటే, ప్రాపంచిక జీవితంలో మీరు ఎలా ఉన్నారు? ఎలాంటి కర్మలు చేస్తున్నారు? అనే దాని మీద ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క జ్ఞానం గానీ, తెలివితేటలు గానీ తెలుసుకోవాలంటే, అతని మాటల్లో, ప్రవర్తనలో స్పష్టంగా గ్రహించవచ్చు. అలాగే, ఈ జ్ఞాన మార్గంలోకి వచ్చిన తర్వాత కూడా, ప్రతి మనిషి కర్మ చేయకుండా ఉండలేడు.

కర్మలను రెండు రకాలు. 1.విషయ కర్మలు, 2. శ్రేయో కర్మలు.

విషయ కర్మలు అంటే ఇంద్రియ విషయాలపై ఆసక్తితో చేసే కర్మలు, భోగాలు, సుఖాలు, కోరికలు, ఇష్టాల కోసం చేసే కర్మలు. ఇవి బంధానికి కారణమవుతాయి.

ప్రతి విషయ కర్మను శ్రేయో కర్మగా మార్చుకునే శక్తి మీకు ఉంది, అది గురువు ద్వారా కానీ, పరమాత్మ ద్వారా కానీ మీ చేత చేయించబడుతుంది. గురువు ఏదైనా పని చెప్పినప్పుడు, "నా వల్ల అవుతుందా?" అని అనుకోకుండా, కనీసం ప్రయత్నం చేయాలి. "గురువుగారికి నాపై నమ్మకం ఉంది కాబట్టి చెప్పారు" అనే భావంతో ముందుకు రావాలి.

- బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి

రూ.50/-

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

**Telugu Books** | **English Books** | **Hindi Books** | **Kannada Books** | **Tamil Books**